RNI Reg-No. APTEL/2002/07373

Postal Registration No.VJ/215/2025-27

# నేటి మనదేశమ్

NETIMANADESAM TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Simultaneously published from Vijayawada, Visakhapatnam, Tirupati & Hyderabad

సంపుటి :24 Vol. No.24 సంచిక : 108 Issue No. 108 విజయవాడ Vijayawada సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: శుక్రవారం 17-04-2026 Friday, April 17 2026 పేజీలు : 8 Pages: 8 వెల: రూ.1-00 Price Rs.1-00

## మంత్రాలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- ■బొలెరోను ఢీకొన్న రెడీమిక్స్ వాహనం
- ■ప్రమాదంలో 8మంది మృతి..పలువురికి గాయాలు
- ■మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు



**కర్నూలు, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కర్నూలు జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంత్రాలయం మండలం చిలకలడోన

మిగతా 2లో..

## చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టిన కేంద్రం

### లోక్‌సభలో మహిళాబిల్లు, డీలిమిటేషన్ బిల్లులు.... డివిజన్ కోరిన విపక్ష సభ్యులు..స్పీకర్ అంగీకారం

### సభ ఆమోదంతో బిల్లులు ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (ఆర్ఎన్ఎ):** దేశంలో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టేందుకు గురువారం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమైంది. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన తర్వాత.. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంమంత్రి అమిత్ షా వీటిని ప్రతిపాదించారు. అనంతరం వీటిని సభలో ప్రవేశపెట్టేందుకు చర్చ చేపట్టారు. ఈ బిల్లులను వ్యతిరేకించిన విపక్షాలు.. డివిజన్ ఓటింగ్‌కు పట్టుబట్టాయి. అందుకు స్పీకర్ ఓం బిర్లా సమ్మతించారు. డివిజన్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లును ప్రవేశపెట్టేందుకు మద్దతుగా 251 ఓట్లు పోలయ్యాయి. 185 మంది దీనికి వ్యతిరేకంగా ఓటేశారు. మెజార్టీ సాధించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కేంద్రం ఈ మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసే బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే బిల్లులను ఒకేసారి పరిశీలించి, ఆమోదించేలా లోక్‌సభ నిబంధన 66లోని ప్రొవైజోను సస్పెండు చేసి అనుమతించాలని కోరుతూ కేంద్ర మంత్రి మేఘ్‌వాల్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ బిల్లులు రాజ్యాంగ సవరణ బిల్లుతో ముడిపడి ఉన్నందున అనుమతించాలని అందులో కోరారు. ఈ బిల్లులపై చర్చకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వీటిపై ఓటింగ్ నిర్వహించ నున్నట్లు సభాపతి తెలిపారు. ఈ మూడింటిలో లోక్‌సభ సీట్లను 550 నుంచి గరిష్ఠంగా 850కి పెంచడంతో పాటు 2011 జనాభా లెక్కల ప్రకారమే దేశంలో డీలిమిటేషన్ పక్రియ చేపట్టే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, లోక్‌సభ- అసెంబ్లీ నియోజకవర్గాల

మిగతా 2లో..

## మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం



- ఇందులో ఎలాంటి రాజకీయం లేదు
- 30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు
- వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత
- చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం
- ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు
- ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది
- దీనిని విస్మరించే వారిని మహిళలలు క్షమించరు
- ఉత్తరాది, దక్షిణ్యాది అంటూ విభజన తేవద్దు
- డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు
- మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (ఆర్ఎన్ఎ):** మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారని, మన ఉద్దేశాలను కూడా

మిగతా 2లో..

## మంత్రాలయం ప్రమాద ఘటన

- ❑తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం
- ❑ప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేసిన మంత్రులు



**అమరావతి, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మంత్రాలయం వద్ద చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో 8 మంది మృతి చెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. మంత్రాలయం క్షేత్రం దర్శనం కోసం వస్తున్న కర్ణాటకకు చెందిన భక్తులు ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయారని అధికారులు వివరించారని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించామన్నారు. కర్ణాటకలోని ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుని బాధిత కుటుంబాలకు తగిన సహాయం చేయాలని కూడా సూచించామన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో కర్ణాటకకు చెందిన 8 మంది మృతి చెందడం అత్యంత విషాదకరమని ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. బొలెరో వాహనం రెడీమిక్స్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు

మిగతా 2లో..

## బోట్లు తయారీ కంపెనీని తరిమేస్తారా

- ■పెట్టుబడులు వస్తే తట్టుకోరా జగన్ గారూ
- ■ఇదేం రాక్షస మనస్తత్వమో: మంత్రి లోకేశ్ ఆగ్రహం



**అమరావతి, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** దేశ రక్షణకు అధునాతన బోట్లు తయారు చేసే కంపెనీ రాష్ట్రానికి వస్తే స్వాగతించాల్సింది పోయి.. తరిమేస్తానని జగన్ అనడమేంటని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ఇదేం రాక్షస మనస్తత్వమని అన్నారు. మత్స్యకారుల పిల్లలకు ఉద్యోగాలు వస్తాయంటే.. ఆనందించాల్సింది పోయి, అడ్డుకుంటాననడం ముమ్మాటికీ సైకోయిజమేనని వ్యాఖ్యానించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. తల్లిని తరిమేసి, చెల్లిని గెంటేసిన జగన్‌కు దైవం అంటే భక్తి లేదు.దేశం అంటే ద్వేషం. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నారు. ఉద్యోగాలు


మిగతా 2లో..

## నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

### రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత... భానుడి భగభగలతో ఇంటికే పరిమితం అయిన జనం

### పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

**విజయవాడ, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిగా మారాయి. గత నెల రోజులుగా ఆయా ప్రాంతాల్లో విభిన్న వాతావరణం చోటు చేసుకుంది. కొన్నిచోట్ల అకాల వర్షాలు, పలుచోట్ల వడగళ్ల వర్షం, చూసాం. ఇప్పుడు ఉన్నట్టుండి వడగాడ్పులు చప్పుడు వింటున్నాం. భానుడి భగభగలతో జనం మిట్ట మధ్యాహ్నం బయటకు వెళ్ళ లేక ఉన్న చోటనే ఇంట్లోనో, కార్యాలయంలోనో ఉండిపోతున్నారు. తెలంగాణలో అన్ని జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలోఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్





మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. రానున్న మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు

మిగతా 2లో..

## మన జనగణన - మన అభివృద్ధి

गृह मंत्रालय भारत सरकार

(జనగణన 2027 మొదటి దశ)

స్వీయ లెక్కింపు (SE) పై సాధారణ ప్రశ్నలు మరియు సమాధానాలు (భాగం-1)

### స్వీయ లెక్కింపు అంటే ఏమిటి?

స్వీయ లెక్కింపు అనేది ఒక ఆన్‌లైన్ ప్రక్రియ. ఇందులో మీరు మీ కుటుంబ వివరాలను SE పోర్టల్ (se.census.gov.in)లో మీరే నమోదు చేసి సమర్పిస్తారు, ఎన్యూమరేటర్ కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదు.



- స్వీయ లెక్కింపు తప్పని సరా?
  కాదు, ఇది ఒక అదనపు సౌకర్యం మాత్రమే. మీరు చేయకపోతే, ఎన్యూమరేటర్ మీ ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారు.
- ఏ భాషలో అయినా స్వీయ లెక్కింపు చేయవచ్చా?
  ఈ సౌకర్యం హిందీ, ఇంగ్లీష్ మరియు 14 భారతీయ భాషల్లో అందుబాటులో ఉంది.
- స్వీయ లెక్కింపుకు ఇంటర్నెట్ అవసరమా?
  అవును, పోర్టల్ ఉపయోగించడానికి ఇంటర్నెట్ అవసరం.
- నా సమాచారం సురక్షితమా?
  అవును, మీ సమాచారం మొత్తం సురక్షితంగా, ఎన్‌క్రిప్ట్ చేసి ప్రభుత్వ సర్వర్లలో నిల్వ చేస్తారు.
- SE ID అంటే ఏమిటి? దాని ఉపయోగం ఏమిటి?
  మీరు వివరాలు సమర్పించిన తర్వాత, మీకు ఒక ప్రత్యేకమైన 11 అంకెల SE ID వస్తుంది (SMS / Email ద్వారా కూడా వస్తుంది). ఈ ID ని ఎన్యూమరేటర్ మీ ఇంటికి వచ్చినప్పుడు చూపాలి.
- SE ID మర్చిపోతే ఏమి చేయాలి?
  మీ రిజిస్టర్ చేసిన మొబైల్ నంబర్ ద్వారా పోర్టల్‌లో తిరిగి పొందవచ్చు.
- స్వీయ లెక్కింపు తర్వాత ఎన్యూమరేటర్ వస్తారా?
  అవును, ఎన్యూమరేటర్ మీ ఇంటికి వచ్చి SE ID ద్వారా మీ వివరాలు ధృవీకరిస్తారు.
- ఏమైనా పత్రాలు అప్లోడ్ చేయాలా?
  లేదు, ఏ పత్రాలు అప్లోడ్ చేయాల్సిన అవసరం లేదు.
- పోర్టల్‌లో సహాయం ఉందా?
  అవును, యూజర్ గైడ్, ఫ్లోచార్ట్స్, ట్యుటోరియల్ వీడియోలు, FAQS మరియు టూల్ టిప్స్ అందుబాటులో ఉంటాయి.

టోల్ ఫ్రీ - 1855

CBC 19108/13/0018/2627

మన బాధ్యతను నెరవేర్చుకుందాం, జనగణనలో పాల్గొనండి CensusIndia2027

**మొదటి పేజీ తరువాయిలు**

## నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఎండ వేడిమి నుండి తట్టుకోలేని పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నాయి. ఏప్రిల్ 19 నుంచి మే 31 వరకు ప్రత్యేక వాతావరణం చూస్తామని ఈ కారణంగా కొన్ని కఠినమైన పరిస్థితులు ఎదురవుతాయని వాతావరణ శాఖ అలర్ట్ చేసింది. వడగాలులు సాధారణ రోజుల కన్నా ఎక్కువ ప్రభావం చూపుతాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతమైన కోస్తా జిల్లాల్లో వడగాలు పలు ప్రభావం నుంచి బయటపడే ఆలోచన చేయాల్సి ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో కనీసం ఐదుగురు వడగాల్పులకు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉష్ణోగ్రత 45 డిగ్రీల నుండి 55 డిగ్రీల వరకు అత్యధిక వేడిమి ఉంటుందనే హెచ్చరికల నేపథ్యంలో డాక్టర్లు, శాస్త్రజ్ఞులు సైతం మానవ సహిత జీవజాలాన్ని, జంతు జాలాన్ని వేడివాతావరణంలో ఎలా రక్షించుకోవాలో, సూచిస్తున్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు ఎవరూ బయటకు వెళ్లకూడదని వాతావరణశాఖ హెచ్చరించింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉక్కపోత అధికం గా ఉంటుందని, గాలిలో తేమ శాతం తగ్గిపోవడం వల్ల వడ దెబ్బ తగిలే అవకాశం ఉంది. వేసవి ఉష్ణోగ్రతలు 35డిగ్రీల నుంచి 40 డిగ్రీల వరకు ఉన్నప్పుడు బయట ఎక్కువసేపు తిరిగే వారిలో డీహైడ్రేషన్, తలనొప్పి, తల తిరగడంవంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. ఎండల ధాటి 40-45 డిగ్రీలకు చేరుకుంటే, ప్రమాద స్థాయి మరింతగా పెరుగుతుంది. గడచిన పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో సగటు గరిష్టఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే ఎక్కువగానే నమోదవుతున్నాయి. విజయవాడ, కర్నూలు, రామగుండం, భద్రాచలం వంటి కొన్ని ప్రాంతాల్లో వేసవి సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45-47డిగ్రీల వరకు కూడా నమోదవుతున్నాయి. అందువల్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను తాకినప్పటి నుంచి తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించడం మంచిది. ఎల్నినో కాస్త ముందే పలుకరించినా భూమధ్య రేఖ వెంబడి పసిఫిక్ మహా సముద్రం వేడెక్కుతుంది. చివరిసరిగా ఎల్నినో పరిస్థితులు 2023లో ఏర్పడ్డాయి. ఈ ఏడాదిరుతుపవనాల సమయంలో అత్యల్ప వర్షపాతం నమోదవుతుందని వాతావరణశాఖ చెబుతోంది. ఎల్నినో ప్రభావంతో దేశంలో నీటి వనరులకు కొరత ఏర్పడుతుంది.

## మంత్రాలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

వద్ద బొలెరో వాహనం-రెడీమిక్స్ లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో 8 మంది మృతిచెందగా.. 13 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఎమ్మిగనూరులోని ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలంలోనే ఐదుగురు మృతిచెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, బాలిక ఉన్నారు. కర్ణాటకలోని చిక్‌మంగళూరుకు చెందిన భక్తులు మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కుమార్ (60), దీపిక వీణ (35), సునీల్ (40), బెల్లి (3), పుట్టమ్మ (60), మీనాక్షి (50), తాయమ్మ (60), లోలాక్షిగా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన పట్ల విచారణ వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంపై ఏపీ మంత్రులు భరత్, జనార్దన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు.

## మంత్రాలయం ప్రమాద ఘటన

చేసుకుందన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రాలయం జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్స్ గుర్తించి మున్ముందు ఈ తరహా ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటామని కర్నూలు ఎమ్మెల్యే, మంత్రి టీజీ భరత్ గుప్తా ప్రకటించారు. కర్నూలు జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోడ్డు ప్రమాద బాధితులను ఆయన పరామర్శించారు. చికిత్స పొందుతున్న వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించినట్లు మంత్రి భరత్ గుప్తా తెలిపారు. కర్నూలు జిల్లా మంత్రాలయం మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై హోం మంత్రి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో 8 మంది మృతి చెందడం అత్యంత విచారకరమన్నారు. ట్యాంకర్‌ను ?బొలెరో వాహనం ఢీకొనడం వల్ల ఈ ప్రమాదం చోటు చేసుకోవడం దురదృష్టకరమని తెలిపారు. ఘటనలో తీవ్రంగా గాయపడిన బాధితులకు తక్షణమే మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. కర్నూలు రోడ్డు ప్రమాదం బాధాకరమని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. బొలెరో వాహనం - ట్యాంకర్ ఢీ కొన్న ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోవడం విషాదకరమన్నారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## బోట్లు తయారీ కంపెనీని తరిమేస్తారా

వస్తున్నాయంటే దోపిడీ అని గగ్గోలు పెడుతున్నారు. నిలువెల్లా స్వార్థం, మనసంతా విధ్వంసం నిండి ఉన్నాయి. అమరావతిని మార్చేస్తాం.. కట్టినవన్నీ కూల్చేసి, కంపెనీలన్నీ వెళ్లగొడతామంటున్నారు. జగన్ మోహన్‌రెడ్డి సర్.. ఇవేం రాక్షస చేష్టలు అని లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు వస్తాయంటే ఉసూరుమంటూ ఏడుస్తారని వ్యంగ్యంగా అన్నారు. రప్పా.. రప్పా నరుకుతాం.. అమరావతిని మార్చేస్తాం.. కట్టినవన్నీ కూల్చేస్తాం.. ఏమిటీ దుర్మార్గ పనులు జగన్‌రెడ్డి? అంటూ వైసీపీ అధినేతను మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా సూటిగా నిలదీశారు. దేశ రక్షణకు అధునాతన బోట్ల తయారీ కంపెనీ రాష్ట్రానికి వస్తే.. స్వాగతించాల్సింది పోయి తిరిమేస్తానంటారా? ఇదేం రాక్షస మనస్తత్వం? అంటూ జగన్ వైఖరిని మంత్రి లోకేశ్ ఎండగట్టారు. మత్స్యకారుల పిల్లలకు వెయ్యికిపైగా ఉద్యోగాలు వస్తాయంటే.. ఆనందించాల్సింది పోయి అడ్డుకుంటామనడం సైకోయిజమే అవుతుందంటూ జగన్ వ్యక్తిత్వాన్ని మంత్రి లోకేశ్ వివరించారు.

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

గమనిస్తున్నారన్నారు. మహిళా రిజర్వేషన్ ప్రక్రియను మరింత ఆలస్యం చేయవద్దు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదు అని, ఎవర్నీ వివక్షపూరితంగా చూడబోమన్నారు. అలాగే దక్షిణాదికి అన్యాయం అంటున్న వాదనలో కూడా వాస్తవం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో తనకు క్రెడిట్ అవసరం లేదని మోదీ అన్నారు. ఒకవేళ బిల్లు పాసైన తర్వాత.. ఎవరైనా కావాలంటే వారి పేరు, ఫోటో మీద ఫుల్ పేజీ యాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అందరి అచీవ్‌మెంట్‌గా చూడాలన్నారు. ఇది ఏ ఒక్క వ్యక్తి, లేదా రాజకీయ పార్టీకి చెందిన సక్సెస్ కాదన్నారు. కానీ ఒకవేళ మూడు దశాబ్దాల తర్వాత కూడా ఈ సంస్కరణ చేపట్టకపోతే, అప్పుడు ఆ లబ్ధి ఏ పార్టీకి దక్కదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. డీలిమిటేషన్ అంశంలో గ్యారెంటీ ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. గ్యారెంటీ, ప్రామిస్ పదాలు వాడమంటే వాడుతానని, ఒకవేళ తమిళంలో దీనికి తగిన పదం ఏదైనా ఉందంటే దాన్ని కూడా చెబుతానని, మన ఉద్దేశం స్వచ్ఛమైందైతే, అప్పుడు పదాలతో ఆడాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు. పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయని వ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే అంటూ.. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. 'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు. ఈ బిల్లులతో దేశానికి సరికొత్త దశ, దిశను ఇస్తున్నాం. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు. మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ అవుతుంది. దేశ రాజకీయాల్లో, వికసిత్ భారత్ సాధనలో మహిళల పాత్ర కీలకం. మహిళలకు అవకాశమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. రాజకీయాల్లో తమ శక్తిని చాటేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఎవరికైనా అవకాశమిస్తేనే కదా.. వారి సామర్థ్యం తెలుస్తుంది. రాజకీయాల్లో సామర్థ్యం, అనుభవం ఉన్న మహిళలు పుష్కలంగా ఉన్నారు. దేశ ప్రగతిలో మహిళలకూ భాగస్వామ్యం కల్పించాల్సిందే. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు.. మహిళలకు మనం ఇస్తున్న కానుక కాదు. అది వారి హక్కు అని మోదీ వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికల్లో వీటిని అమలు చేద్దామని మేం ప్రయత్నించినా సాధ్యం కాలేదు. 2029 ఎన్నికల్లోనూ రిజర్వేషన్లు ఇవ్వకపోతే మహిళలకు అన్యాయం చేసినట్లేనని అన్నారు. బిల్లును తీసుకురాగానే కొందరు విభజన రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ మాట్లాడుతున్నారు. అలాంటి వారిని ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం, ఉత్తరాది, దక్షిణాది అనే భేదభావం మాకు లేదు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నాం అని మోదీ స్పష్టం చేశారు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు. ఈ బిల్లులతో దేశానికి సరికొత్త దశ, దిశను ఇస్తున్నాం. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు. మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ అవుతుంది. దేశ రాజకీయాల్లో, వికసిత్ భారత్ సాధనలో మహిళల పాత్ర కీలకం. మహిళలకు అవకాశమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. రాజకీయాల్లో తమ శక్తిని చాటేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఎవరికైనా అవకాశమిస్తేనే కదా.. వారి సామర్థ్యం తెలుస్తుంది. రాజకీయాల్లో సామర్థ్యం, అనుభవం ఉన్న మహిళలు పుష్కలంగా ఉన్నారు. దేశ ప్రగతిలో మహిళలకూ భాగస్వామ్యం కల్పించాల్సిందే. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు.. మహిళలకు మనం ఇస్తున్న కానుక కాదు. అది వారి హక్కు అని మోదీ వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికల్లో వీటిని అమలు చేద్దామని మేం ప్రయత్నించినా సాధ్యం కాలేదు. 2029 ఎన్నికల్లోనూ రిజర్వేషన్లు ఇవ్వకపోతే మహిళలకు అన్యాయం చేసినట్లేనని అన్నారు. బిల్లును తీసుకురాగానే కొందరు విభజన రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ మాట్లాడుతున్నారు. అలాంటి వారిని ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం, ఉత్తరాది, దక్షిణాది అనే భేదభావం మాకు లేదు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నాం అని మోదీ స్పష్టం చేశారు.

# చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టిన కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

పునర్విభజనకు అవసరమైన డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన మరో బిల్లు ఉన్నాయి. వీటిని కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ప్రవేశపెట్టారు. ఇక, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే ఇంకో బిల్లును హోంమంత్రి అమిత్ షా సభ ముందు ఉంచారు. వీటిపై లోక్‌సభలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. ప్రధాని మోదీ ఈ సాయంత్రం లోక్‌సభలో ప్రసంగిస్తారు. ఇందులో ఒకటి రాజ్యాంగ సవరణ బిల్లు. మిగతా రెండూ చట్టపరమైన బిల్లులు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల మెజారిటీ కావాలి. మిగతా రెండింటికీ సాధారణ మెజారిటీ సరిపోతుంది. ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 540 మంది సభ్యుల్లో 2/3వ వంతు మెజారిటీతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే 360 మంది సభ్యుల మద్దతు అవసరం. అధికారిక ఎన్డీయే కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. బిల్లు ఆమోదానికి మరో 68 మంది మద్దతు అవసరం. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని చెబుతున్న ఇండియా కూటమి ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని చెప్పడంతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదంపై ఉత్కంఠ నెలకొంది.

# 2024లోనే ఎందుకు అమలు చేయలేదు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (ఆర్‌ఎన్‌ఎ):** చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఈ సందర్భంగా విపక్షాలు తమ అభ్యంతరాలను లేవనెత్తగా.. వాటిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. 2024లో మహిళా రిజర్వేన్లను ఎందుకు అమలు చేయలేదని లోక్‌సభలో బిల్లులు ప్రవేశపెట్టడానికి ముందు జరిగిన చర్చ సందర్భంగా కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. 2023లోనే ఆ బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇచ్చామన్నారు. రాజ్యాంగాన్ని ప్రభుత్వం హైజాక్ చేస్తోందన్నారు. దీనిపై అమిత్‌షా స్పందిస్తూ.. బిల్లు ప్రవేశపెట్టకుండానే ఎలా ప్రశ్నిస్తారని అసహనం వ్యక్తంచేశారు. బిల్లు సభలో ప్రవేశపెట్టిన తర్వాత సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పవచ్చన్నారు. ప్రజల్లో ఆందోళన కలిగించేలా విపక్షాల వ్యాఖ్యలు ఉన్నాయని, జనగణనఎందుకు చేపట్టలేదని అఖిలేశ్ ప్రశ్నిస్తున్నారు. ఆ ప్రక్రియ ఇప్పటికే మొదలైందన్న విషయం గుర్తించాలి. ప్రస్తుతం ఇళ్ల గణన జరుగుతోంది. ఇళ్లకు ఎలాంటి జాతి ఉండదు. సమాజ్‌వాదీ పార్టీ ఇళ్లకు కూడా జాతిని ఆపాదిస్తోంది. వ్యక్తుల జనగణన జరిగిన సమయంలోనే జాతి ప్రస్తావన ఉంటుందని కేంద్ర మంత్రి కౌంటర్ ఇచ్చారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును సమాజ్‌వాదీ, ఎంఐఎం పార్టీలు వ్యతిరేకించాయి. దక్షిణాది ప్రాంతాలకు ప్రాతినిధ్యం లేకుండా ఈ బిల్లు చేస్తుందన్నారు. ఈ సవరణలు రాజ్యాంగ విరుద్ధమని, అవి శాండ్‌విచ్ బిల్లులని డీఎంకే ఆరోపించింది. మహిళా రిజర్వేషన్, రాజ్యాంగ సవరణ బిల్లులపై లోక్‌సభలో సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, హోం మంత్రి అమిత్ షాల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. ఈ ప్రక్రియను జనగణనతో ప్రారంభించాలని అఖిలేశ్ యాదవ్ తొలుత సూచించారు. కులగణనను కేంద్రం పట్టించుకోవట్లేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్‌పై కేంద్రం దూకుడులో అర్థం ఏమిటని ప్రశ్నించారు. 'మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్రం ఎందుకు అంత తొందర ప్రదర్శిస్తోంది. మొదటగా జనగణనతో ఈ ప్రక్రియను స్టార్ట్ చేయాలి' అని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్‌కు తన పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. కానీ డీలిమిటేషన్ ద్వారా రిజర్వేషన్ అమలును వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ వాదనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఘాటుగా స్పందించారు. 'దేశంలో ప్రస్తుతం జనగణన ప్రారంభమైంది. ఆ తరువాత కుల ఆధారిత సెన్సెస్ కూడా ఉంటుంది. ప్రస్తుతం గృహ గణన జరుగుతోంది.

## తీర ప్రాంత భద్రతకు సాగర్ డిఫెన్స్ అవసరం

- దానిని కూడా రాజకీయం చేయడం జగన్‌కే చెల్లింది
- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు



**అమరావతి, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వైఎస్ జగన్‌పై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్‌కు తల్లి, చెల్లి, రాష్ట్రం, దేశం పట్ల ఎలాంటి బాధ్యతా భావం, భక్తి లేవని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. తీర ప్రాంత భద్రతను బలోపేతం చేయడానికి రానున్న సాగర్ డిఫెన్స్ ప్రాజెక్టును కూడా తరిమేస్తానని జగన్ మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో శత్రు దేశాల నుంచి వచ్చే ముప్పులను ఎదుర్కొనేందుకు ఈ ప్రాజెక్టు అవసరమని ఆయన పేర్కొన్నారు. తీర ప్రాంతంలో తమిళనాడు మత్స్యకారులు ఆంధ్రప్రదేశ్ జలాల్లోకి వచ్చి సమస్యలు సృష్టించడం పెద్ద సమస్యగా మారిందని చెప్పారు. జగన్ హయాంలో మెరైన్ పోలీసుల గస్తీ బలహీనపడిందని పేర్కొన్నారు. 144 గ్రామాలకు సంబంధించిన గ్రామ కాపుల సమావేశాలను కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. విశాఖపట్నం, కాకినాడ, జువ్వలదిన్నెలలో ఫిషింగ్ హార్బర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జెట్టీలు నిర్మించామని తెలిపారు. వైఎస్ఆర్ నుంచి జగన్ వరకూ మత్స్యకారులను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. సోంపేట ఘటనలో మత్స్యకారులపై కాల్పులు జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. వేట నిషేధకాలంలో మత్స్యకారులకు ఇచ్చే పరిహారాన్ని రూ.4 వేల నుంచి రూ.20 వేల వరకు పెంచినట్టు తెలిపారు. మత్స్యకార సంక్షేమం కోసం కేంద్రం ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం సరిగా వినియోగించలేదని, ఫిష్ ఆంధ్రా పేరుతో నిధులు మళ్లించారని ఆరోపించారు. ప్రధాని మత్స్య సంపద యోజన కింద మత్స్యకారుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు


## రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా కుట్ర

జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి జనార్ధన్ రెడ్డి



**అమరావతి, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రతిపక్ష నాయకుడు రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేస్తాడా అంటూ వైఎస్ జగన్‌పై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. పరిశ్రమలు రాష్ట్రానికి రాకుండా చేయాలనే ఉద్దేశంతో జువ్వలదిన్నె వద్దకు వెళ్లి అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి వచ్చిన వారిని లేపేస్తాం, పంపేస్తా, చంపేస్తా' అంటూ జగన్ బెదిరింపులకు దిగుతున్నారని మంత్రి ఆరోపించారు. లూలు వంటి పెద్ద కంపెనీలు కూడా జగన్ దెబ్బకు భయపడి వెనక్కి వెళ్లిపోయాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే జగన్ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. జువ్వలదిన్నె ప్రాజెక్టును తన పాలనలో ఎందుకు అమలు చేయలేదని మంత్రి ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, అయినప్పటికీ ప్రతి నెలా ఏదో ఒక కార్యక్రమం పెట్టి జగన్ భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజావేదికను కూల్చివేశాడని, పూర్తి కాకముందే ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ చేయడం గత ప్రభుత్వ అలవాటని విమర్శించారు. సరైన ప్రణాళిక లేకుండా డీపీఆర్‌లు తయారు చేసి పంపించారని, దీంతో అనేక ల్యాండ్ ఇష్యూలు తలెత్తాయని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక వాటిని పరిష్కరించి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. తన హయాంలో జువ్వలదిన్నె ప్రాజెక్టు పనులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. పీపీపీ మోడల్‌లో విద్యాసంస్థలపై వచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని, జగన్ చెప్పిన లెక్కలు తప్పని ప్రజల ముందు నిరూపిస్తామని అన్నారు. మత్స్యకారుల సమస్యలపై స్పందిస్తూ వారి హక్కులను గౌరవిస్తామని, అవసరమైతే ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందని తెలిపారు. తమిళనాడు నుంచి వచ్చిన మత్స్యకారులు మెకనైజ్డ్ బోట్లతో వచ్చి ఇబ్బందులు సృష్టించారని, ఆ బోట్ల స్వాధీనంపై కూడా వివాదాలు ఉన్నాయని పేర్కొన్నారు. కళ్లు మూసుకుంటేనే మూడేళ్లు అయిపోతాయని చెప్పే జగన్, అయిదేళ్లు కళ్లు మూసుకుని రాష్ట్రాన్ని నాశనం చేశాడని మంత్రి మండిపడ్డారు. ఇప్పుడు మళ్లీ కళ్లు మూసుకుంటే రాజకీయంగా జగన్ కనిపించకుండా పోతాడంటూ బీసీ జనార్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## 25 నుంచి 27 వరకు తిరుమలలో శ్రీపద్మావతి పరిణయోత్సవాలు



**తిరుమల, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శ్రీ పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలు ఏప్రిల్ 25 నుంచి 27 తేదీ వరకు తిరుమలలో ఘనంగా జరగనున్నాయి. నారాయణగిరి ఉద్యానవనాల్లోని పరిణయోత్సవ మండపంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాల్లో తొలిరోజు శ్రీమలయప్పస్వామివారు గజవాహనం, రెండోరోజు అశ్వవాహనం, చివరిరోజు గరుడ వాహనంపై విహరించనున్నారు. మరోపక్క ఉభయ నాంచారులు ప్రత్యేక పల్లకీలలో పరిణయోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఆ తరువాత కల్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. శ్రీ పద్మావతి పరిణయోత్సవాల నేపథ్యంలో ఏప్రిల్ 25 నుంచి 27వ తేదీ వరకు ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను తితిదే రద్దు చేసింది.


POONAWALLA FINCORP

**పూనావల్లా ఫిన్కార్ప్ లిమిటెడ్**

కార్పొరేట్ కార్యాలయం: యూనిట్ నెం. 2401, 24వ అంతస్తు, అల్టిమస్, డా. జి. ఎం. భోసలే మార్గ్, వోర్లీ, ముంబై - 400018 (మహారాష్ట్ర)
నమోదిత కార్యాలయం: 201 & 202, 2వ అంతస్తు, AP81, కోరేగావ్ పార్క్ అనెక్స్, ముండ్వా, పుణే - 411036 (మహారాష్ట్ర)

**అపెండిక్స్ IV[రూల్ 8(1) ప్రకారం]**
**స్వాధీనం నోటీసు**
**(అచల ఆస్తి కోసం)**

పైన పేర్కొన్న కార్పొరేట్/రిజిస్టర్డ్ కార్యాలయానికి చెందిన పూనావాలా ఫిన్ కార్ప్ లిమిటెడ్ (గతంలో మాగ్మా ఫిన్ కార్ప్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధికృత అధికారిగా, ఆర్థిక ఆస్తుల ప్రతిభూతీకరణ, పునర్నిర్మాణం మరియు ప్రతిభూతి హక్కుల అమలు చట్టం, 2002 (ఇకపై "సదరు చట్టం"గా పేర్కొనబడుతుంది) క్రింద; మరియు సదరు చట్టం లోని సెక్షన్ 13(2) ద్వారా సంక్రమించిన అధికారాలను, భద్రతా హక్కు (అమలు) నియమాలు,2002 లోని నియమం 3 తో కలిపి వినియోగిస్తూ,దిగువ పేర్కొన్న ఋణగ్రహీతలు ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు, నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ, దిగువ తేదీతో కూడిన ఒక డిమాండ్ నోటీసును నేను (సంతకం చేసిన వ్యక్తి) జారీ చేశాను.

రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయునదేమనగా: సదరు చట్టంలోని సెక్షన్ 14 ద్వారా మరియుభద్రతా హక్కుల అమలు నియమాలు, 2002 లోని నియమం 8 ద్వారా నాకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, ఈ 2026వ సంవత్సరం ఏప్రిల్ 15వ తేదీన, దిగువ వివరించిన ఆస్తిని నేను (సంతకం చేసిన వ్యక్తి) భౌతికంగా స్వాధీనం చేసుకున్నాను.

రుణగ్రహీతలు ప్రత్యేకంగానూ, సాధారణ ప్రజలు మొత్తంగానూ, ఈ ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరపవద్దని దీని ద్వారా హెచ్చరించడమైనది. ఈ ఆస్తికి సంబంధించి జరిపే ఏ లావాదేవీ అయినా,పూనావాలా ఫిన్ కార్ప్ లిమిటెడ్ (గతంలో మాగ్మా ఫిన్ కార్ప్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క రుణం మరియు దానిపై వడ్డీకి సంబంధించిన 'చార్జ్' కు లోబడి ఉంటుంది.

భద్రతగా ఉంచిన ఆస్తులను విడిపించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) లోని నిబంధనల వైపు రుణగ్రహీత దృష్టిని ఆకర్షించడమైనది. స్వాధీనం చేసుకున్న ఆస్తి వివరాలు దిగువన ఇవ్వబడ్డాయి:

| ఋణగ్రహీతల పేర్లు | ఆస్తి వివరణ | స్వాధీనం పొందిన తేదీ | చట్టపరమైన డిమాండ్ నోటీసు జారీ చేసిన తేదీ | డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.) |
|---|---|---|---|---|
| మహమ్మద్ ఇర్ఫాన్ గుల్జార్ బేగం జోవారియా బేగం మహమ్మద్ యాకోబ్ | మచిలీపట్నం పట్టణం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, మచిలీపట్నం సబ్-రిజిస్ట్రార్ పరిధిలో ఉన్న ఫతుల్లాబాద్ ప్రాంతంలో, పాత మున్సిపల్ వార్డు నం. 25, కొత్త వార్డు నం. 28లో గల, డోర్ నం. 28/669 కలిగిన ఆస్తి. (ఎండార్స్ మెంట్ ప్రకారం ఈ ఆస్తి R.S. నం. 283లో ఉన్నది).మొత్తం విస్తీర్ణం: 169.79 చదరపు గజాలు లేదా 141.94 చదరపు మీటర్లు. ఈ ఆస్తి డాక్యుమెంట్ నం. 1756/2012 లో పేర్కొనబడిన పరిమితులతో కూడి ఉంది. **సరిహద్దులు**:తూర్పు: మున్సిపల్ రోడ్ (మంగలి వారి వీధి), దక్షిణం: మున్సిపల్ రోడ్ పడమర: అబేదున్నేసా గారి స్థలం, ఉత్తరం: ఇంటూరి సంచారమ్మ గారి స్వంత దారి | 15.04.2026 | 25.09.2024 | రుణ ఖాతా సంఖ్య: HL/0053/H/15/000074 డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం:రూ. 23,19,423/- (రూపాయలు ఇరవై మూడు లక్షలు పందొమ్మిది వేల నాలుగు వందల ఇరవై మూడు మాత్రమే) 25.09.2024 నాటికి, పై మొత్తానికి సంవత్సరానికి 18.05% వడ్డీతో, పూర్తిగా చెల్లించే వరకు వర్తిస్తుంది. |

స్థలం : ఆంధ్ర ప్రదేశ్
తేదీ : 17.04.2026

అధికృత ప్రతినిధి
పూనావాలా ఫిన్ కార్ప్ లిమిటెడ్
(సంతకం)

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# చట్టసభలు ఉన్నది కొందరి కోసమేనా?

అంబేద్కర్ మహాశయుడి జయంతి జరుపుకున్న మరుసటి రోజే..పార్లమెంటులో మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లులు చర్చకు వచ్చాయి. నిజానికి ఈ విషయంలో పాపం అంబేద్కర్ గారు దూరదృష్టితో ఆలోచించి ఉంటే ఆనాడే ఈ అంశాలు రాజ్యాంగంలో ప్రస్తావనకు వచ్చేవి. కానీ ఆయన అందరినీ నమ్మి ఉంటారు. లేదా ఆయన ఆలోచనలను తొక్కిపెట్టి ఉంటారు. మహిళలకు ఆనాడే రిజర్వేషన్లు ప్రకటించి ఉంటే ఇవాళ ఇంతగా రాద్ధాంతం జరిగేది కాదు. ఇకపోతే బిల్లు ప్రవేశ పెట్టిన సందర్భంలో లోక్‌సభలో కేవలం 333 మంది మాత్రమే హాజరయ్యారు. మిగతా 210 మంది ఏమయ్యారన్నదే ప్రశ్న. చాలా ముఖ్యమైన బిల్లులు ప్రవేశ పెడతారని తెలిసీ ఈ 210 మంది లోక్‌సభకు రాకపోవడం తీవ్ర నేరంగా పరిగణించాలి. డివిజన్ జరిగితే కేవలం 333 మంది మాద్రమే లోక్‌సభలో ఉన్నట్లు లెకక తేలింది. ఇదొక అంశమమైతే.. కొన్ని విషయాలు విన్నప్పుడు తీవ్ర అభ్యంతరం కూడా వ్యక్తం అవుతోంది. ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటా ఉండాలని సమాజ్‌వాది పార్టీ డిమాండ్ చేసింది. అంతేగాకుండా ఈ మహిళా బిల్లుకు తొందరెందుకని నిలదీసారు. బిల్లును గతంలోనే ప్రవేశ పెట్టారని, ఇప్పుడు మళ్లీ ప్రవేశ పెట్టడం ఎందుకని కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ ప్రశ్నించారు. ఇవన్నీ చూస్తుంటే..అసలు మహిళా బిల్లు పట్ల ఎవరి ఆక్రోశం వారిదే అన్నట్లుగా సభలో వ్యవహారం కనిపించింది. ఇకపోతే పార్లమెంట్ తీరును చూస్తే ఈ బిల్లులపై చర్చ కన్నా, అసలు సభ్యుల ఎంపికపై చర్చ జరగాల్సి ఉంది. కొన్ని పార్టీలు మాఫియాలా తయరయ్యాయా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలు వారి గుప్పిట్లోనే ఉంటున్నాయి. కొందరే నిరంతరం ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్నారు. ఇక కుటుంబాలకైతే వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇలా కొందరి గుప్పిట్లో చట్టసభలు ఉండడం వల్ల చట్టసభల్లో అసవరమైన చర్చలు జరగడం లేదు. ప్రజా సమస్యలు ప్రస్తావనకు రావడం లేదు. లక్షల్లో జీతాలు,విలాసవంతమైన భవనాలు, సెక్యూరిటీ వంటి అదనపు అట్టహాసాలతో వీరే చట్టసభల్లో జీవితాంతం ఊరేగుతున్నారు. కాంగ్రెస్‌లో వారి పరివారమంతా చట్టసభల్లో ఉంది. సోనియా, రాహుల్, ప్రియాంక వంటి వారు ఒకే కుటుంబం నుంచి ఉన్నారు. ఎంఐఎంలో ఓవైసీ నిరంతరాయంగా ఎన్నికవుతున్నారు. అఖిలేశ్ యాదవ్ కటుంబం అటు యూపి అసెంబ్లీ, ఇటు పార్లమెంటులో తిష్ట వేసింది. మోడీ, అమిత్‌షాలు మూడు పర్యాయాలు ఇక్కడే ఉంటున్నారు. రాజ్‌నాథ్ సింగ్, గడ్కరీ ఇలా చెప్పకుంటూ పోతే అన్ని పార్టీలది ఒక్కటే లక్ష్యం. నిరంతరాయంగా చట్టసభల్లో తిష్టవేయడం. ఇలాంటి వారున్నంత కాలం చట్టసభల్లో ప్రజానుకూల చట్టాలు ఎలా వస్తాయి. మహిళల బిల్లు ఎందుకు పాస్ అవుతుంది. మహిళల పట్ల వీరికి ఎందుకు అనుకూలత ఉంటుంది. ఎందుకంటే తమ సీట్లకు ఎసరు వస్తుందేమో అన్న భావనలో అన్ని పార్టీల నేతలు ఉన్నారు. చట్టసభల్లో కొందరే గబ్బిలాల్లా పట్టుకుని వేలాడే పద్ధతి పోవాలి. ఒకరికి రెండు పర్యాయాలు మాత్రమే చట్టసభలో ఉండే అవకాశం ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న ఈ దేశంలో కొందరే చట్టసభల్లో నిరంతరంగా ఉండిపోయే కాలం పోవాలి. దీనిపై రాజ్యాంగ సవరణ జరగాలి. మోడీకి చిత్తశుద్ధ ఉంటే ఈ రకమైన చట్టసవరణకు పూనుకోవాలి. దీంతో చట్టసభలు ప్రక్షాళన జరుగుతాయి. కొత్తతరం చట్టసభల్లోకి వస్తుంది. మహిళా రిజర్వేషన్లను ముందుకు తీసుకువెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించి ఆమోదించేందుకే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నారు. పనిలోపనిగా డీలిమిటేషన్ పక్రియను ముందస్తుగా అమలు పరచడం అంటే..2029 ఎన్నికల్లో అమలు చేయడం లక్ష్యంగా బిల్లు ప్రవేశ పెట్టారు. డీలిమిటేషన్‌తో దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సరిహద్దుల మార్పు జరుగనుంది. సీట్ల సంఖ్య పెరగునంది. 2029 లోక్‌సభ ఎన్నికలలో ఈ పునర్విభజన జరిగేలా చట్టం తీసుకుని వచ్చేందుకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి 'నారీ శక్తి వందన్ అధినియమ్' అమలును వేగవంతం చేసేందుకు ఉద్దేశించిన ఒక ముఖ్యమైన రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించే లక్ష్యంతో మూడు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. నిజానికి యూపిఎ పదేళ్ల కాలంలో మహిళా బిల్లును అటకెక్కించారు. కానీ వారు ఇప్పుడు మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. గతంలోనే ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నిస్తున్నారు. నిజంగానే గత ఎన్నికల్లోనే ఈ చట్టం అమలు చేసి ఉంటే పేచీ వచ్చేది కాదు. కానీ మోడీ ప్రభుత్వం తన రాజకీయాలను తాను ప్రదర్శిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజనను 2029 సార్వత్రిక ఎన్నికలలోగానే పూర్తి చేసేందుకే చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపుదలకు మోదీ ప్రభుత్వం పూనుకున్నది. 2011 జనాభా గణన ఆధారంగా డీలిమిటేషన్ అమలును ఈ మహిళా రిజర్వేషన్‌తో ముడిపెట్టారు. లోక్‌సభ సభ్యుల సంఖ్యను 543 నుంచి 816కు పెంచడం ద్వారా ప్రస్తుతం పురుషులు కలిగివున్న మొత్తం సీట్ల సంఖ్యను తగ్గించకుండానే 33 శాతం, అంటే ఇంచుమించు 273 సీట్లను మహిళలకు రిజర్వ్ చేసేందుకు నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి చేసేలా చట్టసవరణకు పూనుకున్నారు. అంటే మోడీ కూడా రాజకీయ ఎత్తుగడలతోనే ఉన్నారు. ఇలా చేయడం వల్ల పాతవారే ఎన్నికవుతారు. అలాగే కొందరి నియోజకవర్గాలు గల్లంతవుతాయి. అయితే మహిళలకు ఎప్పుడో చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కాల్సి ఉంది. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందనే మన చిరకాల నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ సందర్భం మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైనది. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో మాత్రం అందరికీ ఏకాభిప్రాయం ఉన్నా, డీ లిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని సభలో సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. అయితే అలా చేయకుంటే ఇప్పుడున్న సీట్లతోనే మహిళలకు సీట్లు సర్దుబాటు చేయడానికి ఏ రాజకీయ పార్టీ సిద్దంగా లేదు. ఇదంతా ఒక ఎత్తయితే చట్టసభలో సభ్యుల పదవీకాలాన్ని నిర్దేశించాలి. ఎన్ని పర్యాయాలు ఎంపిలుగా ఉండాలో, ఎమ్మెల్యేలుగా ఉండాలో నిర్ణయించాలి. కొందరే నిరంతరాయంగా చట్టసభలకు పరిమితం అయ్యే విధానం పోవాలి. ఇది జరిగితే తప్ప భారతప్రజాస్వామ్యానికి అర్థం లేదు.

## హనుమాన్ మాల ధరించిన విద్యార్థికి అవమానం

### హెడ్మాస్టర్ తీరుపై తల్లిదండ్రుల ఆగ్రహం

**జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** హనుమాన్ మాలలో వచ్చిన విద్యార్థిని పాఠశాలలోకి అనుమతించకపోవడంపై తల్లిదండ్రులు మండిపడుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఓ పాఠశాలలో ఈ ఘటన చోటు చేసుకుంది. 7వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థి హనుమాన్ దీక్ష తీసుకున్నాడు. దీంతో హనుమాన్ మాల ధరించి పాఠశాలకు వెళ్లాడు. అయితే పాఠశాల హెడ్ మాస్టర్ ఆ విద్యార్థిని గేటు వద్దే అడ్డుకున్నారు. మాల ధరించి తరగతి గదిలోకి రాకూడదని చెప్పారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు అక్కడికి చేరుకున్నారు. హెడ్ మాస్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులు, బజరంగదళ్ కార్యకర్తలు.. పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు. పాఠశాల ప్రాంగణంలో నినాదాలు చేస్తూ భైఠాయించారు.

# మహిళా బిల్లుతో ఏ రాష్ట్రానికి నష్టం లేదు

### ఈ బిల్లుతో మహిళలకు లోక్‌సభలో 272 సీట్లు.... బిల్లుపై చర్చలో కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్

**న్యూఢిల్లీ,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** మహిళా రిజర్వేషన్ల అమలుతో ఏ రాష్ట్రానికి గానీ, పురుషులకు గానీ ఎలాంటి నష్టం జరగదని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ స్పష్టం చేశారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల కు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు వీలుగా కేంద్రం 3 కీలక బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అనంతరం వీటిపై చర్చ ప్రారంభించగా.. కేంద్రమంత్రి మేఘ్‌వాల్ ప్రసంగించారు. ఈ బిల్లులతో లోక్‌సభలో మహిళలకు 272 సీట్లు లభిస్తాయని అన్నారు. పార్లమెంట్ చరిత్రలో ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు. మహిళా రిజర్వేషన్లను అమలుచేయాల్సిన సమయం వచ్చింది. కొన్ని బిల్లులను భావితరాలు మరువలేవు. ఆర్టికల్ 368 ద్వారా ప్రజాహిత నిర్ణయాలను తీసుకునేందుకు పార్లమెంట్‌కు రాజ్యాంగం శక్తినిచ్చింది. ఈ క్రమంలోనే మూడు కీలక బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టాం. లోక్‌సభ స్థానాలను 50శాతానికి పెంచేందుకు వీటిని తీసుకొచ్చాం. ఈ



బిల్లులతో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుంది. లోక్‌సభ స్థానాలు 815కు పెరగడంతో మహిళలకు 272 సీట్లు లభిస్తాయి. దీనివల్ల ఎవరికీ నష్టం ఉండదు. ఈ మహిళల కోటాలో ఎస్సీ, ఎస్టీలకు ఉపకోటా కూడా లభిస్తుందని కేంద్ర మంత్రి వివరించారు.

అనంతరం ఈ బిల్లులను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ మాట్లాడారు. మహిళల రిజర్వేషన్లకు సంబంధించి మూడేళ్ల క్రితం ఇవే చర్చలు జరిగాయి. వాటినే కేంద్రం మళ్లీ చెబుతోంది. 2023 కంటే ముందు ఐదుసార్లు మహిళలకు సంబంధించిన చట్టాలు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ మహిళల రిజర్వేషన్లకు అనుకూలంగా ఉంది. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందిన నాటినుంచే వాటిని అమలుచేయాలి. మహిళా రిజర్వేషన్లను లోక్‌సభ స్థానాల పెంపునకు ముడిపెట్టవద్దు. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేస్తామని గతంలో హోం మంత్రి చెప్పారు. మహిళా రిజర్వేషన్లను మరింత ఆలస్యం చేయాలని కేంద్రం చూస్తోందని కాంగ్రెస్ ఎంపీ విమర్శించారు.

# వేసవి రద్దీకి అనుగుణంగా రైళ్లు

### అనంత మీదుగా యశ్వంతపూర్-జల్పైగురి మధ్య రెండు ట్రైన్స్



**అనంతపురం,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని అనంతపురం మీదుగా యశ్వంతపూర్-జల్పైగురి మధ్య రెండు ట్రిప్పుల ప్రత్యేక రైలు నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. యశ్వంతపూర్-న్యూ జల్పైగురి ప్రత్యేక రైలు (నం. 06567) ఈనెల 17, 24 తేదీల్లో (శుక్రవారాల్లో) యశ్వంతపూర్‌లో ఉదయం 7 గంటలకు బయలుదేరి మూడోరోజు సోమవారం ఉదయం 7 గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం.06568) ఈనెల 20, 27 తేదీల్లో (సోమవారాల్లో) న్యూ జల్పైగురి స్టేషన్‌లో ఉదయం 8.30కి బయలుదేరి మూడో రోజైన గురువారం ఉదయం 9.55 గంటలకు బెంగళూరు కంటోన్మెంటు స్టేషన్‌కు చేరుకుంటుందన్నారు. ఈ రైలు యల్హంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుత్తి, డోన్, నంద్యాల, మార్కాపూర్ రోడ్, నరసరావుపేట, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, కొత్తవలస, విజయనదరం, శ్రీకాకుళం రోడ్డు, పలాస, బ్రహ్మపూర్, బాలుగావ్, ఖుద్రా రోడ్, భువనేశ్వర్, కటక్, జాజ్‌పూర్ కెయోంజహార్ రోడ్, భద్రక్, ఖరగ్‌పూర్, అందుల్, దాన్కుని, బర్ధమాన్, బోల్పూర్ (శాంతినికేతన్), రాంపూర్ హట్, న్యూ ఫరక్కా, మాల్డా టౌన్, కిష్ణాగంజ్ స్టేషన్ల మీదుగా వెళ్తుందన్నారు. ప్రయాణికుల రద్దీ నియంత్రణకు యశ్వంతపూర్-సహార్స మధ్య వయా గుత్తి మూడు ట్రిప్పుల ప్రత్యక వీక్లీ రైలును నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. సహర్స- యశ్వంతపూర్ ప్రత్యేక రైలు (నం. 05551)ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకూ గురువారాల్లో రాత్రి 10.25 గంటలకు సహర్సలో బయలుదేరి రెండు రోజుల తర్వాత శనివారం రాత్రి 10.30కి యశ్వంతపూర్‌కు చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 05552) ఈ నెల 19 నుంచి మే 3వ తేదీ వరకూ ఆదివారాల్లో ఉదయం 7 గంటలకు యశ్వంతపూర్‌లో బయలుదేరి రెండు రోజుల తర్వాత మంగళవారం ఉదయం 11 గంటలకు సహార్సకు చేరుతుందన్నారు. ఈ రైలు సిమ్రి భక్తియార్పూర్, మన్సి, ఖగారియా, బెగుసరాయ్, న్యూ బరౌని, కియుల్, ఝూఝా, జసిది, మధుపూర్, చిత్తరంజన్, అశన్‌సోల్, దుర్గాపూర్, బర్ధామన్, దంకుని, ఖరగ్‌పూర్, బేలేశ్వర్, భద్రక్, కటక్, భువనేశ్వర్, ఖుద్రా రోడ్, విజయనగరం, విశాఖపట్టణం, దువ్వాడ, విజయవాడ, గుత్తి, ధర్మవరం, హిందూపురం, యల్హంక స్టేషన్ల మీదుగా వెళుతుందన్నారు.

# విపక్షాల ఐక్యతకు పరీక్షా కాలం

### మహిళా బిల్లుపై పరస్పర విరుద్ధ వాదనలు


### ఎన్నికల ప్రచారంలో బిజీగా టిఎంసి ఎంపిలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల నేపథ్యంలో విపక్ష కూటమిలో విభేదాలు బయటపడుతున్నట్టు తెలుస్తోంది. అలాగే వారి మధ్య ఐక్యత లేదని స్పష్టం అవుతోంది. బిల్లును వ్యతిరేకిస్తే తమకు పుట్టగతులు ఉండవన్న భయం కూడా వారిని వెన్నాడుతోంది. పార్లమెంట్‌లో ఈ కీలక బిల్లులపై ఓటింగ్‌కు ముందు జరిగిన సమావేశంలో వివిధ పార్టీలు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయడమే దీనికి కారణం. కేంద్రం తీసుకొస్తున్న ఈ బిల్లుల ద్వారా లోక్‌సభ, అసెంబ్లీలలో మహిళలకు రిజర్వేషన్ అమలును వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే.. ఈ పక్రియను డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడంపై విపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అందరూ పార్లమెంట్‌కు హాజరుకావడం కష్టమవుతోందని ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యురాలు సాగరికా ఘోష్ తెలిపారు. అయితే.. టీఎంసీ వైఖరిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. విపక్ష ఎంపీలు ఓటింగ్‌కు హాజరు కాకపోతే అది ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినట్లే అవుతుందని హెచ్చరించినట్టు సమాచారం. అన్ని పార్టీలు తప్పనిసరిగా హాజరై బిల్లును వ్యతిరేకించాలని ఆయన కోరారు. ఇదిలా ఉండగా.. తమిళనాడులోనూ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నప్పటికీ డీఎంకే ఎంపీలు పూర్తి స్థాయిలో హాజరవుతారని ఆ పార్టీ ప్రతినిధి టీఆర్.బాలు స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము వ్యతిరేకం కాదని కొందరు విపక్ష నేతలు ఇప్పటికే తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఏది ఏమైనా మహిళా రిజర్వేషన్ బిల్లు రాజకీయంగా కొత్త సమీకరణాలకు దారితీస్తుండగా.. విపక్ష ఐక్యతకు ఇది పరీక్ష కాలంగా మారింది. మహిళల రిజర్వేషన్ల అమలు, నియోజకవర్గ పునర్విభజన బిల్లులపై కాంగ్రెస్ నేత సోనియా గాంధీ తాజాగా స్పందించారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు స్పందిస్తూ తమ పార్టీ వైఖరిని ముందే తెలియజేశామని అన్నారు. ఈ విషయంలో అదనంగా తాను చెప్పాల్సిందేమీ లేదని పేర్కొన్నారు.ఇందుకు సంబంధించిన బిల్లులను గురువారం కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్‌వాల్, హోం మంత్రి అమిత్‌షా లోక్‌సభ ముందుకు తీసుకొచ్చారు. 131వ రాజ్యంగసవరణ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను మంత్రి మేఘ్‌వాల్ ప్రవేశపెట్టగా, కేంద్రపాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాలకు సంబంధించిన బిల్లును అమిత్ షా సభ ముందు పెట్టారు. బిల్లులను అనుమతించాలా? వద్దా? అన్న అంశంపై ఓటింగ్ జరగ్గా మెజారిటీ సభ్యులు అనుకూలంగా ఓటు వేశారు.

# మంత్రాలయం ప్రమాద ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు 2లక్షల పరిహారం ప్రకటన

**న్యూఢిల్లీ,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** కర్నూలు జిల్లాలోని మంత్రాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతితి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలతోపాటు క్షతగాత్రులకు ఆయన నష్ట పరిహారాన్ని ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ. 50 వేలు చొప్పున నష్టపరిహారాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి ఈ నష్ట పరిహారాన్ని అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రధాని మోదీ స్పందించారు. మంత్రాలయంలో కొలువుదీరిన శ్రీరాఘవేంద్ర స్వామి వారిని దర్శించుకునేందుకు కర్ణాటక వాసులు బొలెరో వాహనంలో వెళ్తున్నారు. ఈ వాహనం ఎదురుగా వస్తున్న ట్యాంకర్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మరణించారు. 13 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మరణించగా.. మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల్లో



ఐదుగురు మహిళలు, బాలికలు ఉన్నారు. వీరంతా కర్ణాటకలోని చిక్‌మంగళూరు వాసులని జిల్లా ఉన్నతాధికారులు తెలిపారు. ఘటనపై ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో క్షతగాత్రులు

### బాధితులను పరామర్శించిన కలెక్టర్ సిరి

**కర్నూలు,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** కర్నూలు జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోడ్డు ప్రమాద బాధితులను జిల్లా కలెక్టర్ సిరి పరామర్శించారు. ఈ ప్రమాదంలో గాయపడి.. ఎమ్మిగనూరు ఆసుపత్రిలో చికిత్స పొందిన నలుగురు క్షతగాత్రులు డిశార్చ్ అయ్యారన్నారు. మిగిలిన వారు.. కర్నూలు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. మంత్రాలయం మండలం చిలకలడోన సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం జరిగిన స్థలాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు. బొలెరో వాహనం డ్రైవరు నిద్ర మత్తులో ఎదురుగా వస్తున్న ట్యాంకర్‌ను ఢీకొనడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆయన వివరించారు.

# దేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో సాగాలి

### మహిళా బిల్లు నేపథ్యంలో పవన్ కళ్యాణ్ పోస్ట్

**అమరావతి,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** భారతదేశం ఈరోజు నారీ శక్తిని గౌరవిస్తూ దేశంలోని మహిళలు వివిధ రంగాల్లో సాధిస్తున్న అసాధారణ విజయాలను వేడుక చేసుకుంటోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లును కేంద్రం ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పవన్ ఎక్స్ వేదికగా స్పందించారు. చెస్ బోర్డు నుంచి ఒలింపిక్ పోడియం వరకు భారతీయ మహిళలు దేశానికి స్ఫూర్తిని అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల సైప్రస్‌లో జరిగిన మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో ఆర్.వైశాలి చరిత్ర సృష్టించారని అన్నారు. ఈ టోర్నమెంట్ గెలుచుకుని, మహిళల ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో పోటీపడే అర్హత సాధించిన తొలి భారతీయ మహిళగా నిలిచారన్నారు. ఈ విజయం భారత మహిళల ప్రపంచ స్థాయి ప్రతిభను మరోసారి నిరూపించిందన్నారు. గౌరవనీయ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీ బలోపేతం చేసిన పరిపాలన, ప్రజా సేవ నుంచి నారీ శక్తి ప్రయాణం.. భారత అంతరిక్ష యాత్రల్లో రితు కరిధాల్ ప్రదర్శించిన శాస్త్రీయ నైపుణ్యం వరకు విస్తరించిందన్నారు. అలాగే ప్రపంచ బాక్సింగ్ వేదికపై ఆధిపత్యం చెలాయించి దేశ గౌరవాన్ని నిలబెట్టిన నిఖత్ జరీన్ క్రీడా నైపుణ్యం కూడా.. ఈ సాధికారత ప్రయాణం భారతదేశ రాజ్యాంగ పునాదులలో లోతుగా పాతుకుపోయిందని చెప్పారు. దాక్షాయణి వేలాయుధన్, హంసా



మెహతా, దుర్గాబాయి దేశ్‌ముఖ్, విజయలక్ష్మి పండిట్, రాజకుమారి అమృత్ కౌర్ వంటి రాజ్యాంగ వ్యవస్థాపక మాతృమూర్తులు ఈ పునాదులను తీర్చిదిద్దారన్నారు. వారి కృషి తరతరాల భారతీయ మహిళలకు న్యాయం, సమానత్వాన్ని అందించిందని పవన్ పేర్కొన్నారు. ప్రతిభకు అవకాశం లభిస్తే మహిళలు నాయకత్వం వహిస్తారని, రాణిస్తారని, దేశాలకు స్ఫూర్తినిస్తారని చరిత్ర చెబుతోందని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ స్ఫూర్తితోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 'నారీ శక్తి వందన అధినియమ్' సవరణ బిల్లు 2026ను ప్రవేశపెట్టారని తెలిపారు. శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా పరిపాలనలో వారికి న్యాయమైన స్థానం కల్పించే దిశగా ఇది చరిత్రాత్మక అడుగుగా నిలుస్తుందన్నారు. జనసేన పార్టీ మహిళా సాధికారత కోసం కేవలం మాటలతో కాకుండా చేతలతో ఎప్పుడూ దృఢంగా నిలబడిందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే నిబద్ధత, సమాన అవకాశాలు, న్యాయమైన ప్రాతినిధ్యం పట్ల జనసేనకు ఉన్న నమ్మకాన్ని ఇది ప్రతిబింబిస్తుందని తెలిపారు. మహిళలే సమాజానికి పునాది అని... కుటుంబాలను పోషించడం నుంచి దేశాన్ని తీర్చిదిద్దడం వరకు వారి పాత్రకు ప్రత్యామ్నాయం లేదని అన్నారు. ఒక మహిళ ఉన్నత స్థాయికి ఎదిగితే దేశం కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇది కొత్త హక్కులు ప్రసాదించడం కాదని.. మహిళలకు న్యాయబద్ధంగా చెందాల్సిన వాటిని పునరుద్ధరించడమే అని స్పష్టం చేశారు. బలమైన మహిళలు బలమైన కుటుంబాలను, బలమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయన్నారు. ఇకపై 'నారీ శక్తి' కేవలం నినాదంగా మిగిలిపోదని.. అది మన నాగరికతకు బలమైన శక్తిగా నిలుస్తుందన్నారు. న్యాయబద్ధమైన, సమానమైన, సాధికారత కలిగిన భారతదేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో ముందుకు సాగాలి అంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# మీకు పానీ పూరీ ఇష్టమా? అయితే మీకు ఓ హెచ్చరిక!

పానీ పూరి ఒక ఉత్తర భారతీయ చిరుతిండి. కానీ ఇప్పుడు భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన స్నాక్స్‌లో పానీ పూరీ ఒకటి. తమిళనాడులో పానీ పూరీని ట్రాలీ షాపుల్లో, అన్ని మూలల బుట్టల్లో పెట్టి విక్రయిస్తారు.నాలుకపై పులుపు మరియు ఉప్పు రుచిని నిలుపుకోవడం వల్ల పానీ పూరి కూడా కరకరలాడుతూ ఉంటుంది. కాబట్టి, ఇది పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ ఇష్టమైన చిరుతిండి. వడ, పజ్జీ, పొండా చిరుతిళ్లు మారిపోయి నేడు అందరూ పానీ పూరీ కోసం చూస్తున్నారు. పానీ పూరీ నేడు వీధి దుకాణాల నుండి గాజుతో చేసిన పెద్ద హెూటళ్ల వరకు ప్రతిచోటా అమ్ముడవుతోంది. నాలుక రుచిని అందరూ ఆక్రమించినందున పానీ పూరీ శరీరానికి మేలు చేస్తుందా? సమాధానం లేదు. దుష్ప్రభావాలు ఎక్కువగా ఉంటాయి.



### క్యాన్సర్‌కు కారణమవుతుంది

పూరీ చేయడానికి ఉపయోగించే నూనె ఎంత స్వచ్ఛంగా ఉంటుందో తెలుసుకోవడం ముఖ్యం. సాధారణంగా నూనెను కాచి ఒకసారి మాత్రమే ఉపయోగించాలి. అయితే చాలా దుకాణాల్లో ఆ నూనెను మళ్లీ మరిగించి వాడుతున్నారు. వాడిన నూనెలో వేయించిన పూరీని మళ్లీ మళ్లీ తీసుకుంటే శరీరంలో చెడు కొవ్వు పేరుకుపోతుంది. ఇది క్యాన్సర్‌కు కారణమయ్యేంత ప్రమాదకరం. పాన్ మసాలా పానీ పూరీలో కలుపుతారు. పాన్ మసాలా కూడా ఒక రకమైన పొగాకు ఉత్పత్తి. దీని వల్ల పొగాకు వల్ల క్యాన్సర్ వంటి అనేక సమస్యలు వస్తాయి.

### చాలా సోడియం

వృద్ధులు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, అధిక రక్తపోటు ఉన్నవారు, హృద్రోగులు మరియు గర్భిణీ స్త్రీలు సోడియం అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోకపోవడమే మంచిది. పానీపూరిలో సోడియం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఈ రుగ్మత ఉన్నవారు పానీ పూరీని నివారించడం శరీరక ఆరోగ్యానికి మంచిది.

### కడుపులో పురుగు

పానీ పూరీ దుకాణదారులు తమ బొటనవేలితో పూరీని పగలగొట్టి అందులో బంగాళదుంప మసాలాను ముంచి పుదీనా నీటిలో ముంచుతారు. గ్లౌజులు వేసుకోకుండానే పానీ పూరీని చాలా చోట్ల అమ్ముతున్నారు. చేత్తో విరగ్గొట్టి నీళ్లలో ముంచే వ్యక్తి చేయి ఎంత శుభ్రంగా ఉందో గమనించాలి. లేదంటే గోరుపై మురికి పానీ పూరీకి అంటుకుంటుంది. వీటిని తింటే రకరకాల అనారోగ్య సమస్యలు వస్తాయి. కొన్ని రకాల పురుగులు చేతితో వ్యాపిస్తాయని చెప్పారు. ఈ పురుగులు తిన్నప్పుడు కడుపులో ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది.

### వాంతులు మరియు విరేచనాలు

పానీపూరీ అమ్మేవారి చేతిలో ఏదైనా బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ ఉంటే మనం కొని తినే పానీపూరీ వల్ల వాంతులు, విరేచనాలు అవుతాయి. అలాగే పానీ పూరీని ఎక్కువగా తినడం వల్ల టైఫాయిడ్ వచ్చే ప్రమాదం ఉంది.

### అపరిశుభ్రమైన పరిస్థితి

పానీ పూరీని చెన్నై మరియు పట్టణ ప్రాంతాలలో రోడ్డు పక్కన ఉన్న దుకాణాల్లో ఎక్కువగా విక్రయిస్తారు. కొన్ని దుకాణాలు మురుగు కాలువకు సమీపంలో ఉన్నాయి. ఇక్కడి పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. అక్కడ అమ్మే పానీ పూరీ పరిశుభ్రంగా ఉందా? అనే ప్రశ్న మనలో తలెత్తాలి.పుదీనా రసం చేయడానికి ఉపయోగించే నీరు అనారోగ్యకరమైనది అయితే అది శరీరానికి అనేక దుష్ప్రభావాలను కూడా కలిగిస్తుంది. కాబట్టి వీధి దుకాణాల్లో అమ్మే, ఆరోగ్యానికి గ్యారెంటీ లేని ఇలాంటి ఆహార పదార్థాలకు దూరంగా ఉండటం శరీరానికి మంచిది.

### అంటువ్యాధి

పానీపూరీ ప్రపంచంలోనే అత్యంత అంటువ్యాధి కలిగిన ఆహారాలలో ఒకటి. పానీ పూరీ అమ్మేవారికి ఏదైనా అంటువ్యాధి సోకితే అది తిన్న వారికే ఎక్కువగా సోకుతుంది. రుచి కోసం అనారోగ్యకరమైన స్నాక్స్ తినడం మానుకోండి. పులుపు, రుచిగా ఉండే పానీ పూరీలో పెద్దగా పోషకాలు ఉండవు. రోడ్డు పక్కన షాపుల్లో అమ్మే పానీ పూరీని తినకుండా పరిశుభ్రంగా తయారుచేసి తినవచ్చు. ఇంట్లో మనం పానీ పూరీని పరిశుభ్రంగా తయారు చేసి తినవచ్చు. ఇది మీ శారీరక ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

### ఊబకాయం పెరిగే అవకాశం ఉంది

పానీ పూరీకి ఉపయోగించే ప్రధాన పదార్థాలు మైదా మరియు బేకింగ్ సోడా. దీంతో శారీరక ఆరోగ్యం దెబ్బతింటుంది. వీటిని నిత్యం ఆహారంలో చేర్చుకుంటే బరువు పెరిగే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అలాగే వీరికి మధుమేహం వంటి ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. చిన్న పూరీ అంతా జేబుల్లో ఉండడం చూశాం. వీటిని ఎక్కడ తయారు చేస్తారు. వీటిని పరిశుభ్రమైన పద్ధతిలో తయారు చేస్తున్నారా? రెండింటి గురించి మనకు తెలిసి ఉండే అవకాశం లేదు. అందుచేత పానీ పూరీని ఎక్కువగా తినకుండా మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.



## మహిళా రిజర్వేషన్ బిల్లుపై అభ్యంతరం

**కులగణన లేకుండా బిల్లు అమలు కుదరదు... బీసీ, ఎస్సీ, ఎస్టీల వాటాను దొంగిలించడమే**

**విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు**

**న్యూఢిల్లీ,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** మహిళా రిజర్వేషన్లపై కేంద్రం తీరును రాహుల్ గాంధీ తప్పుబట్టారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న సవరణ కేవలం అధికారం కోసమేనని అన్నారు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా మద్దతు ఇస్తుందని తేల్చి చెప్పారు. గురువారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. కులగణన లేకుండా మహిళా రిజర్వేషన్ల అమలులో పారదర్శకత ఉండదని అభిప్రాయపడ్డారు. చిన్న రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడటమే తమ లక్ష్యమన్నారు. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో కుట్ర జరుగుతోందన్నారు. కుల గణన డేటాను విస్మరించడం అంటే బీసీ, ఎస్సీ, ఎస్టీల వాటాను దొంగిలించడమేనని అన్నారు. దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలకు అన్యాయం జరిగితే సహించబోమని హెచ్చరించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లుతో మహిళా రిజర్వేషన్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు ఏప్రిల్ 16న పార్లమెంటు ముందుకు రానున్న నేపథ్యంలో ప్రజలను ఉద్దేశించి రాహుల్ గాంధీ ఓ వీడియో విడుదల చేశారు. డీలిమిటేషన్‌తో కేంద్ర ప్రభుత్వం గెర్రీమాండరింగ్‌కు పాల్పడే ప్రయత్నం చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. నియోజకవర్గాలను తమకు అనుకూలంగా పునర్వ్యవస్థీకరించుకునే కుట్ర చేస్తోందన్నారు. గెర్రీమాండరింగ్‌తో మళ్లీ అధికారం పొందేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు.కాంగ్రెస్ ఎంపీ జైరామ్ రమేష్ మాట్లాడుతూ.. 'మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. మహిళా రిజర్వేషన్లను 2023లోనే అమలు చేయమని కోరాం. మా విజ్ఞప్తిని ఏమాత్రం కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఓటమి నిర్ధారణ కావడంతో, అర్ధాంతరంగా ఈ బిల్లును ప్రవేశపెట్టాలని అధికార బీజేపీ భావిస్తోంది. డీ లిమిటేషన్ ద్వారా నార్త్, ఈస్ట్, సౌత్, చిన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది. లోక్‌సభ 543 స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లు కల్పించాలి. నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకిస్తాము' అని అన్నారు. మహిళా రిజర్వేషన్లకు మేము వ్యతిరేకం కాదు. ప్రభుత్వం తెచ్చిన విధానమే తప్పు. రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం తెరపైకి తెచ్చింది. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. అస్సాం, జమ్మూ కాశ్మీర్‌లో జరిగినట్లే నియోజకవర్గాల విభజనలో అవకతవకలకు కేంద్రం యత్నిస్తోంది. మహిళా రిజర్వేషన్ల అమలులో జాప్యం చేయడానికే కేంద్రం సాకులు వెతుకుతోంది. ప్రభుత్వ వైఖరికి నిరసనగా విపక్షాలన్నీ ఐక్యంగా పోరాడతాయి' అని అన్నారు.

## జనాభా ప్రకారం ఆలోచిస్తే నష్టమే

**అందుకే రాష్ట్రాల్లో 50 శాతం పెంపు... బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి**

**హైదరాబాద్,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** జనాభా ప్రకారమైతే దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే అన్ని రాష్ట్రాల్లో 50 శాతం పెంపు విధానం తెచ్చారని తెలంగాణ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లపై ఆయన మీడియాతో మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వమే చట్టాలు చేసిందన్నారు. 1972 లో కాంగ్రెస్ చేసిన డీలిమిటేషన్ వల్ల ఏపీకి ఒక లోక్‌సభ సీటు తగ్గింది. ప్రస్తుత సీట్ల ప్రకారమైతే మహిళలకు 170 సీట్లు మాత్రమే వచ్చే అవకాశం ఉంది. సీట్లు పెంచి మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే 270కిపైగా సీట్లు వస్తాయి. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా హైబ్రిడ్ పాలసీని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారని విమర్శించారు.డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని తెలిపారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ విమర్శలు చేస్తున్నారని అన్నారు. అందుకే డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆయన విరుచుకు పడ్డారు.జీఎస్డీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలన్నది ఎక్కడ ఉందో చెప్పాలని అన్నారు. ఓటు విలువ ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా ఉంటుందని తెలియదా అని అన్నారు. జీడీపీలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని గుర్తు చేశారు. మహిళల అవకాశాలను దెబ్బ తీయడానికి కుట్ర పన్నుతున్నారంటూ విపక్షాల తీరుపై మండిపడ్డారు. మహిళల వాటా తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారని ఇది సరికాదని అన్నారు.

## డ్రగ్స్ కేసు విచారణలో రోజుకో కొత్త కోణం

**కేదార్‌తో పైలట్ రోహిత్ రెడ్డి సోదరులకు ఆర్థిక బంధం**

**హైదరాబాద్,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** మొయినాబాద్ డ్రగ్స్ కేసు విచారణలో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. తాజాగా, ఈ కేసులో కేదార్ అనే వ్యక్తి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గత ఏడాది దుబాయ్‌లో డ్రగ్స్ ఓవర్ డోస్ కారణంగా మరణించిన కేదార్‌తో పైలట్ రోహిత్ రెడ్డి సోదరులకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రరోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, కేదార్‌కు మధ్య భారీ ఎత్తున ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది. ముఖ్యంగా రోహిత్, రితేష్ బ్యాంక్ ఖాతా నుంచి కేదార్‌కు రూ.25 లక్షలు బదిలీ అయినట్లు పోలీసులు పక్కా ఆధారాలు సేకరించారు. ఈ ఆర్థిక లావాదేవీల గురించి రోహిత్ రెడ్డి, రితేష్‌ని ప్రశ్నించగా ఇద్దరూ పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని, వారు విచారణకు సహకరించడం లేదని పోలీసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. మరిన్ని విషయాలు రాబట్టడానికి కస్టడీని పొడిగించాల్సిన అవసరం ఉందని పోలీసులు తమ నివేదికలో స్పష్టం చేశారు.

## అమరావతి పేరులోపై స్పష్టత

**అమరావతి,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** ఏపీ రాజధాని అమరావతి పేరుపై స్పష్టత ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. ఇక నుంచి అన్ని అధికారిక నోట్‌లు అమరావతి ఇంగ్లీషులో చివరన టిఐ పేరుతోనే ఉండాలని స్పష్టం చేశారు. కొందరు టిఐ బదులు టిహెచ్ఐ అని రాయడాన్ని తప్పుబట్టారు. అమరావతిని ఇంగ్లీష్‌లో రాసేటప్పుడు చివరిలో టిహెచ్ఐ కి బదులుగా టిఐ ఉండాలని తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు, అధికారులకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

## గోదావరి జలాల వినియోగంపై యాక్షన్ ప్లాన్

**రిజర్వాయర్లు, చెరువులను నింపేలా ప్రణాళికలు.... సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షలో చంద్రబాబు ఆదేశం**

**అమరావతి,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** పోలవరం ప్రాజెక్టు పూర్తి కాగానే గోదావరి జలాలను కుడి, ఎడమ కాల్వల ద్వారా తరలించి.. వాటిని ఏయే అవసరాలకు, ఎంత మేర వినియోగించుకోవాలనే దానిపై ఓ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ కాల్వలకు అనుసంధానంగా ఉన్న రిజర్వాయర్లు, చెరువులు నింపేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. జూన్ చివరి కల్లా వెలిగొండ స్టేజ్-1 పనులు పూర్తి కావాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ అధికారులతో ముఖ్యమంత్రి ఈమేరకు సమీక్ష నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు పనులతో పాటు వెలిగొండ, హంద్రీనీవా సుజల స్రవంతి, పోలవరం- నల్లమల సాగర్ లింక్, చింతలపూడి ఎత్తిపోతల పథకం, వరికెపూడిశిల, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనుల గురించి అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో భూగర్భజలాల పెంపు, జలధార, జల హారతి కార్యక్రమాలపైనా సమీక్షించారు. శ్రీకాకుళం జిల్లాలో వంశధార నదిపై నిర్మించ తలపెట్టిన నేరడి బ్యారేజ్‌కు అడ్డంకులు తొలగడంతో త్వరితగతిన టెండర్లు పిలవాలని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని.. హోటల్స్, షాపింగ్ ఏరియా ఉండాలని తెలిపారు. ప్రాజెక్టు సమీప ప్రాంతాల సుందరీకరణకు సంబంధించిన డిజైన్లను పరిశీలించారు. గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభించేలా పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చేపట్టిన చర్యలతో రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగాయని అధికారులు వివరించారు. ఏప్రిల్ 1 నాటికి 625 టీఎంసీల భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 12 టీఎంసీల నీరు అదనంగా ఉందని తెలిపారు. అదేవిధంగా గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏప్రిల్ నాటికి 0.79 మీటర్ల మేరకు భూగర్భ జలాలు పెరిగాయన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## రాహుల్ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారు

**యూపి నుంచి రాజ్యసభ దక్కడం గౌరవమే... డబ్బుల మూటలతో రేవంత్ రాజకీయం**

**మహిళా రిజర్వేషన్లపై విమర్శలు తగవు... రేవంత్ వ్యాఖ్యలపై బిజెపి ఎంపి లక్ష్మణ్ ఆగ్రహం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం తన గొంతు వినిపిస్తున్నానని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా చేశారా? అని ఆయన ప్రశ్నించారు. తుపాకీ పట్టుకొని ఆయన ఎవరి పక్కన నిలుచున్నారో అందరికీ తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కావ్వడం తెలుగు వాడిగా తనకు గౌరవంగా ఉందన్నారు. తనపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బుధవారం న్యూఢిల్లీలో ఎంపీ కె. లక్ష్మణ్ స్పందించారు. నీతులు చెబుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. మహిళల అవకాశాలను దెబ్బ తీయడానికి కుట్ర పన్నుతున్నారంటూ విపక్షాలపై ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. మహిళల వాటా తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారా?, ఎస్సీ, ఎస్టీ వాటా అడ్డుకోవడానికి కుట్ర పన్నుతున్నారా? అంటూ విపక్షాలకు ఆయన ప్రశ్నలు సంధించారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే అని వ్యంగ్యంగా అన్నారు. ఢిల్లీకి ఆయన డబ్బుల మూటలు మోశారని విమర్శించారు. నగదు కేంద్రంగా రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. డబ్బున్న వాళ్ళకి ఓటు విలువ ఎక్కువ అనేలా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్య హాస్యాస్పదంగా ఉందని లక్ష్మణ్ పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేశారని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ పరిధిలో150 సీట్లను 300 సీట్లు చేశారని పేర్కొన్నారు. ఏ శాస్త్రీయ పద్ధతిలో గ్రేటర్ హైదరాబాద్‌ను విభజించారంటూ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. 543 సీట్లలో మహిళా రిజర్వేషన్లు పెంచమనడం వెనుక ఎస్సీ, ఎస్టీ మహిళలకు నష్టం చేయాలన్న కుట్ర దాగి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. అందుకే డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆయన విరుచుకు పడ్డారు. జీఎస్డీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలన్నది కాంగ్రెస్ విధానమా? అనేది స్పష్టం చేయాలని ఆ పార్టీ నేతలను ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఓటు విలువ ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు. జీడీపీలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని గుర్తు చేశారు. తెలంగాణ వ్యతిరేక ప్రతిపాదన చేస్తున్నారని వెంటనే దీనిని వెనక్కి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆయన స్పష్టం చేశారు.

## పునర్విభజన జనాభా ప్రకారమే

**రాజ్యాంగం నిర్దేశించింది కూడా ఇదే... సిఎం రేవంత్ గందరగోళ వ్యాఖ్యలు తగవు.... బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**

**వరంగల్,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలనే అసత్య ప్రచారానికి తెరలేపారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు విమర్శించారు. బుధవారం వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. నియోజకవర్గాల పునర్విభజన అనేది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. సీట్ల పెంపు అనేది 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరుగుతుంది. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల్లో గందరగోళం సృష్టించేలా మాట్లాడుతూ రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్ సిస్టమ్' అనే విధానం ప్రపంచంలోనే ఎక్కడా లేదని రాంచందర్‌రావు ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్‌కు సంబంధించి రేవంత్ రెడ్డి చెబుతున్న ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, అవేవీ చట్టబద్ధమైనవి కావని ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నాయని ధ్వజమెత్తారు. నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ప్రచారంలో వాస్తవం లేదు. సీఎం రేవంత్ రెడ్డి తన బాధ్యతారాహిత్య వ్యాఖ్యలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని రాంచందర్‌రావు అన్నారు. దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ ప్రక్రియపై చర్చ జరుగుతున్న వేళ, రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు కేవలం కేంద్ర ప్రభుత్వంపై బురద చల్లడానికేనని రాంచందర్‌రావు విమర్శించారు.

## ఫోన్ మాట్లాడుతూ.. లోకానికే దూరమై.. లయోలా కళాశాల సమీపంలో విషాదం



**విజయవాడ , ఏప్రిల్ 16( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నగరంలోని లయోలా కళాశాల సమీపంలో ఓ విషాద ఘటన చోటుచేసుకుంది. ఫోన్లో మాట్లాడుతూ అప్రమత్తత కోల్పోయిన ఓ వ్యక్తి.. భవనం రెండో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. స్థానికుల కథనం ప్రకారం.. సదరు వ్యక్తి తన నివాసంలోని రెండో అంతస్తు బాల్కనీలో ఫోన్ మాట్లాడుతుండగా, ఒక్కసారిగా పట్టుతప్పి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న మాచవరం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మిస్సింగ్ కేసుల ఛేదనలో 'సెంట్రల్' మార్క్!

### మాచవరంలో వంద శాతం రికవరీ.. సత్తా చాటిన పోలీసులు



**విజయవాడ , ఏప్రిల్ 16( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** విజయవాడ సెంట్రల్ జోన్ పరిధిలో అదృశ్యమైన వ్యక్తుల ఆచూకీ కనుగొనడంలో పోలీసులు విశేష ప్రతిభ కనబరుస్తున్నారు. బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ, సాంకేతిక పరిజ్ఞానంతో కేసులను వేగంగా ఛేదిస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి నమోదైన కేసుల్లో పటమటలో 15 మిస్సింగ్ కేసులకు గాను 12 కేసులను పోలీసులు ట్రేస్ చేశారు. అలాగే గుణదల పరిధిలో 6 కేసుల్లో నాలుగింటిని ఛేదించారు. మరీ ముఖ్యంగా మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మొత్తం 25 కేసులను 100 శాతం ఛేదించి, బాధితులను సురక్షితంగా వారి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. పోలీసుల పనితీరుపై నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చీమల దండుకు చెక్

### : వంటింటి చిట్కాలతో 'మంగళం' పాడండి!



**విజయవాడ , ఏప్రిల్ 16( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** వేసవి వచ్చిందంటే చాలు.. ఇంట్లో ఎక్కడ చూసినా చీమల రొద. పంచదార డబ్బా పక్కన పెట్టినా, బెల్లం ముక్క కింద పడినా నిమిషాల్లో ప్రత్యక్షమవుతాయి. వీటిని చంపకుండానే ఇంటి నుండి పారద్రోలడానికి కొన్ని అద్భుతమైన మార్గాలు ఇక్కడ ఉన్నాయి. వెనిగర్ మ్యాజిక్.. చీమలు పరార్! వంటగది మూలల్లో చీమలు చేరుతుంటే సమాన పరిమాణంలో వెనిగర్, నీటిని కలిపి స్ప్రే బాటిల్లో పోసి వాడండి. కిటికీలు, తలుపుల వద్ద ఈ మిశ్రమాన్ని స్ప్రే చేస్తే ఆ ఘాటైన వాసనకు చీమలు చుట్టుపక్కలకు కూడా రావు. నిమ్మరసం.. సువాసనతో పాటు రక్షణ నిమ్మకాయ వాసనను చీమలు అస్సలు భరించలేవు. చీమలు ఎక్కువగా తిరిగే చోట నిమ్మరసం చల్లినా లేదా నిమ్మ తొక్కలు ఉంచినా వాటి ఘాటుకు చీమల 'సెన్సింగ్' దెబ్బతింటుంది. ఇది వంటింటిని తాజాగా కూడా ఉంచుతుంది. మసాలా దినుసుల ఘాటు.. చీమలకు గుండెపోటు! దాల్చిన చెక్క పొడి, లవంగాలు లేదా లవంగం నూనెను చీమలు వచ్చే రంధ్రాల వద్ద ఉంచండి. అలాగే, తీపి పదార్థాల చుట్టూ మిరియాల పొడి చల్లితే, ఆ ఘాటుకు చీమలు వెంటనే తోక ముడుస్తాయి.

## "దత్తత' కు ముందుకు వస్తున్న దంపతులకు అభినందనలు.

### కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.



**మచిలీపట్నం ఏప్రిల్ 16( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** దత్తత తీసుకునేందుకు ముందుకు వస్తున్న దంపతులు ఎంతో మందికి ఆదర్శనీయులని, ఏ బిడ్డా అనాథగా మిగిలిపోకూడదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. కారా పోర్టల్లో దత్తత కొరకు నమోదును చేసుకున్న తల్లిదండ్రులకు శిశుగృహ లో ఆశ్రయం పొందిన ఒక బిడ్డను దత్తత ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎం.ఎన్. రాణి, ఈ.ఓ విజయలక్ష్మి, డిసిపిఓ కిషోర్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రశాంతి, తదితరులు పాల్గొ నారు.

## ప్రశాంతంగా ముగిసిన "పది" పరీక్షల మూల్యాంకనం



**మచిలీపట్నం ఏప్రిల్ 16( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఈనెల 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు పదవ తరగతి మూల్యాంకన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. కృష్ణా జిల్లా డిఈఓ యు .వి. సుబ్బారావు ఆధ్వర్యంలో పరీక్షల మూల్యాంకనం నిర్వహించారు. ఈసారి వినూత్నంగా టాప్ సిస్టంతో మార్కులను నమోదు చేశారు. 76 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 449 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 228 మంది స్పెషల్ అసిస్టెంట్లు మూల్యాంకన ప్రక్రియలో పాల్గొన్నట్లు కృష్ణాజిల్లా డీఈవో సుబ్బారావు తెలిపారు. మొత్తం 753 మంది స్థానిక గవర్నమెంట్ లేడీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మూల్యాంకన ప్రక్రియలో పాల్గొన్నారు. మొత్తం 1,84,270 పేపర్లను మూల్యాంకనం చేశారని డీఈవో తెలిపారు. మూల్యాంకనం పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు డీఈవో తెలిపారు. మూల్యాంకన ప్రక్రియలో పాల్గొన్న వారికి ఒక్కొక్క పేపర్ దిద్దినందుకు 10 రూపాయలు, స్పెషల్ అసిస్టెంట్ కి రోజుకు 300 రూపాయలు చొప్పున గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. 8 కిలోమీటర్ల పరిధి దాటి మూల్యాంకన విధులకు హాజరయ్యే వారికి టీఏడీఏలు కూడా చెల్లించడం జరుగుతుందన్నారు. మూల్యాంకన ఉనికి సంబంధించిన నిధులను సంబంధిత ఉపాధ్యాయుల ఖాతాలో ప్రభుత్వం జమ చేయడం జరుగుతుందన్నారు.

## మంగినపూడి బీచ్ వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు



**మచిలీపట్నం ఏప్రిల్ 16( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మచిలీపట్నం సమీపంలోని మంగినపూడి బీచ్ వద్ద పోలీసులు కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించారు. తాలూకా ఎస్సై ఆధ్వర్యంలో జరిగిన ఈస్పెషల్ డ్రైవ్లో ప్రతి వాహనాన్ని ఆపి డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇతర పత్రాలను సమగ్రంగా పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహన దారులపై చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. రోడ్డు భద్రత దృష్ట్యా ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచించారు. అలాగే బీచ్ ప్రాంతంలో సాయంత్రం తర్వాత అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక పహారా ఏర్పాటు చేశారు. అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతూ కఠిన చర్యలు చేపడుతున్నారు.

## రైతుల్ని కృషి విజ్ఞాన కేంద్రానికి తీసుకు వెళ్లిన జిల్లా వ్యవసాయ శాఖ



**మచిలీపట్నం ఏప్రిల్ 16( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మచిలీపట్నం వ్యవసాయ సబ్ డివిజన్ మండలాలు అయిన పెడన గూడూరు మచిలీపట్నం మండలాల నుండి రైతులను ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ పరిశోధనా స్థానం ఘంటసాలకు మినీ బస్సులో తీసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం వ్యవసాయ సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు రమాదేవి పెడన,గూడూరు మచిలీపట్నం మండలాల వ్యవసాయ అధికారులు, రైతులు ఈ ఎక్స్ పోజర్ విజిట్ కు హాజరవడం జరిగింది. మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచే నాని జెండా ఊపి ఈ యాత్రను ప్రారంభించారు. కుంచె నాని మాట్లాడుతూ, ప్రభుత్వం అభ్యుదయ రైతులందరిని ఎంపిక చేసి వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలను పరిచయం చేయుటకు ఎల్లవేళలా సుముఖంగా ఉంటుందని తెలియజేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తక్కువ ఖర్చుతో స్వల్ప పెట్టుబడులతో అధిక ఆదాయాన్ని పొందుటకు నూతన మార్గాలను అన్వేషించాలన్నారు .శాస్త్రవేత్తల సలహాలను తప్పకుండా పాటించాలన్నారు. రసాయనిక ఎరువుల వినియోగం బాగా తగ్గించాలని, ఈ యాత్రలో పాల్గొనే రైతులందరినీ ప్రోత్సహించే ఈ కార్యక్రమం బాగా జరగాలని కోరుకుంటున్నాను.

## విద్వేషాలు రెచ్చగొడితే కఠిన చర్యలు తప్పవు.. డీఎస్పీ సుధాకర్



**నరసాపురం ఏప్రిల్ 16( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నరసాపురం మండలం, సీతారాంపురం సౌత్ గ్రామంలోని స్వర్ణాంధ్ర కాలేజీ వద్ద ఈ నెల 13వ తేదీన జరిగిన ర్యాలీపై కొందరు వ్యక్తులు ఇన్స్టాగ్రామ్లో అభ్యంతరకరమైన పోస్టులు, వ్యాఖ్యలు చేశారని డీఎస్పీ సుధాకర్ తెలిపారు. వర్గాల మధ్య వైషమ్యాలు పెంచేలా ఉన్న ఈ చర్యలపై మొగల్తూరు పోలీస్ స్టేషన్లో Cr No. 70/2026 U/s 196(1)(a), R/w 3(5) BNS, SC, ST (POA) Act-2015, IT Act-2000 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ప్రమేయం ఉన్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టం చేశారు.

## కృష్ణా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఇంటర్మీడియట్ విద్యార్థులు



**మచిలీపట్నం ఏప్రిల్ 16( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కృష్ణాజిల్లాలో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల వసతి గృహాల విద్యార్థులు ఇంటర్మీడియట్ -- 2026 ఫలితాలలో అద్భుత విజయాలు సాధించారు. జూనియర్ ఇంటర్మీడియట్ (మొదటి సంవత్సరం) ఫలితాలలో జిల్లావ్యాప్తంగా మొత్తం విద్యార్థులు 133 మంది హాజరయ్యారు. వీరిలో 116 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 87% గా నమోదు చేసుకున్నారు. జూనియర్ ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ఎంపీసీ విభాగంలో చాముండేశ్వరి కుసుమ -- 460/470 మార్కులు (ఎస్సీ బాలికల వసతి గృహం, అవనిగడ్డ). ఏ ఎన్ పి విభాగంలో ఎస్. మిరియం -- 480/500 మార్కులు (ఎస్సీ బాలికల వసతి గృహం, మచిలీపట్నం). ఎం.ఎల్.టి: బి. వర్షిని -- 474/500 మార్కులు (ఎస్సీ బాలికల వసతి గృహం, మచిలీపట్నం). ఫస్ట్ ఇయర్లో 20 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించి విశిష్ట ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఇంటర్మీడియట్ ( ద్వితీయ సంవత్సరం) ఫలితాలు మొత్తం హాజరైన విద్యార్థులు 111 మంది హాజరవ్వగా వీరిలో 100 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు మొత్తం ఉత్తీర్ణత శాతం 90% గా నమోదు చేసుకున్నారు. ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు వివరాలు ఎం పి హెచ్ డబ్ల్యు: ఎల్. షైనీ -- 963/1000 మార్కులు (ఎస్సీ బాలికల వసతి గృహం, గుడివాడ). ఎం ఎల్ టి విభాగంలో బి ఈశ్వరి నాగజ్యోతి -- 962/1000 మార్కులు (ఎస్సీ బాలికల వసతి గృహం, మచిలీపట్నం).ఎం ఎల్ టి లో చంద్రిక -- 958/1000 మార్కులు (ఎస్సీ బాలికల వసతి గృహం, గుడివాడ). సెకండ్ ఇయర్లో 25 మంది విద్యార్థులు 900కు పైగా మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనపరిచినట్లు సాంఘిక సంక్షేమ శాఖ అధికారి తెలిపారు. ఈ అద్భుత ఫలితాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల వసతి గృహాల్లో అమలు చేస్తున్న నాణ్యమైన బోధన, ప్రత్యేక శిక్షణ అధ్యాపకుల అంకితభావానికి నిదర్శనం అని , ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.కె షాహిద్ బాబు విద్యార్థులను, ఉపాధ్యాయులను, హాస్టల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

### 8 మంది మృతి, 13 మందికి గాయాలు



**ఎమ్మిగనూరు ఏప్రిల్ 16( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కర్నూలు జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంత్రాలయం మండలం చిలకలడోన వద్ద బొలెరో వాహనం-రెడీమిక్స్ లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో 8 మంది మృతిచెందగా.. 13 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఎమ్మిగనూరులోని ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలంలోనే ఐదుగురు మృతిచెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, బాలిక ఉన్నారు. కర్ణాటకలోని చిక్మంగళూరుకు చెందిన భక్తులు మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కుమార్ (60), దీపిక వీణ (35), సునీల్ (40), బెల్లి (3), పుట్టమ్మ (60), మీనాక్షి (50), తాయమ్మ (60), లోలాక్షిగా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## ఒంటిమిట్ట కోదండరాముడి హుండీ ఆదాయం రూ.29,00,205



**ఒంటిమిట్ట ఏప్రిల్ 16( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలో హుండీ లెక్కింపు చేపట్టారు. రూ.29,00,205 ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారి నవీన్ కుమార్ తెలిపారు. ఆలయంలోని రంగ, ముఖ మండపం, భక్త సంజీవరాయ స్వామి ఆలయంలో హుండీలను తెరిచి లెక్కించారు. తితిదే పరిపాలన, విజిలెన్స్ అధికారుల పర్యవేక్షణలో శ్రీవారి సేవకులు లెక్కింపు చేపట్టారు. మార్చి 26 నుంచి ఈ నెల 5 వరకు శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించారు. రాములోరి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆరాధ్య దైవం జగదభిరాముడిని దర్శించిన అనంతరం భక్తులు హుండీల్లో కానుకలను వేశారు. నెల రోజుల వ్యవధిలో ఆలయానికి రూ.29 లక్షలు ఆదాయం రావడం గత పదేళ్ల కాలంలో ఇదే తొలిసారి అని ఆలయ అధికారులు తెలిపారు.

## సర్వాయపాలెం ఉన్నత పాఠశాలలో 'మనబడి.. జ్ఞాన బాట' ర్యాలీ




**కావలి ఏప్రిల్ 16( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కావలి మండలంలోని సర్వాయపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో ప్రధానోపాధ్యాయులు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను నూతన విద్యార్థుల చేరికలను ప్రోత్సహిస్తూ 'మనబడి.. జ్ఞాన బాట' ర్యాలీ నిర్వహించారు. ప్రతి గ్రామంలోని పాఠశాలకు, ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి.. ప్రతి చిన్నారిని ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోని నిపుణులైన ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలు మంచి పునాదిని వేస్తాయన్నారు. పాఠశాలలో అత్యాధునిక వసతులు, నాణ్యమైన బోధన అందుబాటులో ఉన్నాయని, 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను సర్వాయపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.

## నందిగామ సబ్ డివిజన్ ఏసీపీగా చలమాల శ్రీనివాసరావు బాధ్యతల స్వీకారం...



**నందిగామ ఏప్రిల్ 16( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నందిగామ సబ్ డివిజన్కు కొత్త ఏసీపీగా నియమితులైన చలమాల శ్రీనివాసరావు బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్సైలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించి హర్షాతిరేకాలతో స్వాగతం పలికారు. కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఏసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, నందిగామ ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. లా అండ్ ఆర్డర్ కంట్రోల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకుండా అహర్నిశలు శ్రమిస్తామని, ప్రజల సహకారం పోలీసులకు ఎంతో అవసరమని అన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, నేరాల నివారణలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. అలాగే ప్రజలకు ఎప్పుడూ అండగా నిలుస్తానని, న్యాయపరమైన సేవలను పారదర్శకంగా అందిస్తానని హామీ ఇచ్చారు. పోలీస్ శాఖపై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగేలా పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం అధికారులు, సిబ్బందితో ఆయన చర్చించి, భవిష్యత్తు కార్యాచరణపై మార్గదర్శకాలు ఇచ్చారు.

# 'సంభవం'... క్రేజీ ఐడియా ఇది



గత కొన్నేళ్లలో మలయాళ దర్శకులు బాగా డెవలప్ అయ్యారు. క్రైమ్, హారర్, సస్పెన్స్ ఈ మూడు అంశాలను తీసుకుని వాటికి పోలీస్ ఆఫీసర్ల బ్యాక్ డ్రాప్ జోడించి చాలా సినిమాలు తీశారు. వాటిలో అత్యధిక శాతం హిట్టయినవే. మనోళ్లు కూడా ఓటిటిలో డబ్బింగ్ రూపంలో చూసి ఆహా ఓహో అన్నవాళ్ళే. ఈ సిరీస్ లో ఒక కొత్త మూవీ వచ్చింది. దాని పేరు సంభవం అధ్యాయం ఒన్ను. నేరుగా హాట్ స్టార్ లో రిలీజైన ఈ మూవీకి సోషల్ మీడియాలో చాలా సపోర్ట్ దక్కుతోంది. ఎందుకో చూద్దాం. అసలీ స్టోరీ పాయింటే క్రేజీగా ఉంటుంది. కేరళ ఆంధ్ర సరిహద్దులో ఉండే ఒక అటవీ ప్రాంతానికి ట్రాన్స్ ఫర్ మీద వెళ్తాడు ఆనంద్. దారిలో ఒక యాక్సిడెంట్ కనిపించి గాయపడిన మరో పోలీసును ఆసుపత్రిలో చేరుస్తాడు. డ్యూటీ చేరే సమయంలో అడవిలో జరిగిన ఒక దాడి గురించి తెలిసి మరో ఇద్దరు ఆఫీసర్లతో కలిసి అక్కడికి చేరుకుంటాడు. కానీ లోపలికి వెళ్లే కొద్దీ ముప్పై సంవత్సరాల వెనుకటి సంఘటనలు, మనుషులు ఎదురవుతారు. అసలు ట్విస్టులు మొదలవుతాయి. కథని ఇక్కడ చిన్నగా చెప్పినప్పటికీ అసలు కంటెంట్ లో బోలెడు ట్విస్టులు పెట్టారు. టైం లూప్ కాన్సెప్ట్ కొత్తది కాకపోయినా దాన్ని ఒక అడవికి ముడిపెట్టి, కాకి తలతో ఉన్న మనిషి విగ్రహానికి హారర్ ఎలిమెంట్ జోడించి దర్శకుడు జీతూ సతీషన్ మంగళతు కొత్త అనుభూతి కలిగిస్తాడు. ముఖ్యంగా మొదటి అరగంట కాస్త ఓపిగ్గా చూడగలిగితే ఆ తర్వాత స్క్రీన్ ప్లే పరుగులు పెడుతుంది. ముఖ్యంగా సెకండాఫ్ లో వచ్చే మలుపులను ఈజీగా గెస్ చేయలేనంత టిపికల్ గా ఉంటాయి. తెలుగు ఆడియోతో పాటు అందుబాటులో ఉన్న సంభవం అధ్యాయం ఒన్ను ఈ జానర్ సినీ ప్రియులను ఖచ్చితంగా ఆకట్టుకుంటుంది. కాకపోతే మల్లువుడ్ స్టయిల్ స్లో నెరేషన్ ఇందులోనూ ఉంటుంది. ఆ తరహా కథనం అలవాటు లేకపోతే కొంచెం ల్యాగ్ అనిపిస్తుంది. ఇది మొదటి భాగమే. పార్ట్ 2కి ముఖ్యమైన లీడ్ ఇచ్చి ఆసక్తి పెంచారు. సినిమా చూశాక కలిగే సందేహం ఒకటే. ఇంత క్రేజీ ఐడియాలు మలయాళీ మేకర్స్ కి ఎలా వస్తాయో. ఇలాంటివి థియేటర్ కన్నా డిజిటల్ లోనే బాగా ఆడతాయి.

# ప్రతాప్ కష్టాలు పగవాడికి కూడా వద్దు



రేపు విడుదల కాబోతున్న పాపం ప్రతాప్ కు టైటిల్ కు తగ్గట్టే చివరి నిమిషం వరకు అయ్యో పాపం అనిపించే పరిణామాలే జరుగుతున్నాయి. చివరి నిమిషంలో సెన్సార్ చిక్కు ఒకటి వచ్చి పడటంతో నిర్మాతలు ఆఘమేఘాల మీద పరుగులు పెడుతున్నారు. సినిమాలో ఎలాంటి జంతువులను వాడలేదని అనిమల్ వెల్ఫేర్ బోర్డు నుంచి ఒక సర్టిఫికెట్ తెచ్చుకోవాలి. కానీ ఎక్కడో పొరపాటు జరగడంతో దాన్ని మర్చిపోయారు. అది సబ్మిట్ చేస్తే తప్ప సెన్సార్ క్లియరెన్స్ రాదు. కథకు సంబంధించిన ఒక ముఖ్యమైన ట్విస్టు జంతువు మీదే ఉంటుందట. నిన్న సోషల్ మీడియాలో ఈ లీకు తెగ చక్కర్లు కొట్టింది. పగలు మనిషిగా రాత్రి మృగంగా మారిపోయే జంతువు పాయింట్ అంటూ తెగ ఊదరగొట్టారు. ఇది పాపం ప్రతాప్ అనే క్లారిటీ వచ్చేసినట్టే. ఈ లెక్కన హైదరాబాద్ లో ప్లాన్ చేసిన నైట్ ప్రీమియర్లు దాదాపుగా లేనట్టే. ఒకవేళ ఆ టైంకి సమస్య పరిష్కారం కాకపోతే రేపు ఉదయం షోలు లేట్ కావొచ్చు. దీనికొకటే కాదు గతంలో దండోరా కూడా ఇలాంటి ప్రాబ్లమ్ ఫేస్ చేసింది. అప్పుడు ప్రొడ్యూసర్లు పడిన టెన్షన్ అంతా ఇంతా కాదు. ఎట్టకేలకు సెన్సార్ తెచ్చుకుని సమయానికి షోలు వేయగలిగారు. కానీ అప్పుడు వచ్చిన ఇష్యూ జంతువులది కాదు. కొన్ని సన్నివేశాల పట్ల అభ్యంతరం వచ్చింది. అది అంతర్గతంగా సెట్ చేసుకునేది కాబట్టి టైంకి సాల్వ్ అయ్యింది. కానీ పాపం ప్రతాప్ ఇప్పుడు బయటి నుంచి నో యానిమల్ పత్రం తీసుకురావాలి. ఏది ఏమైనా ఇకపై నిర్మాతలు ఇలాంటి విషయాల పట్ల జాగ్రత్తగా ఉండాలి. కనీసం వారం ముందే ఇలాంటి ఫార్మాలిటీస్ అన్నీ పూర్తయ్యేలా చూసుకోవాలి. లేకపోతే డిస్ట్రిబ్యూటర్ల నుంచి ఎగ్జిబిటర్ల దాకా అందరూ ఇబ్బంది పడతారు. తిమ్మరాజుపల్లి టీవీ, బ్యాడ్ బాయ్ కార్తీక్, పల్లిచట్టంబితో పోటీ పడుతున్న పాపం ప్రతాప్ కు అన్నీ సానుభూతులే దక్కుతున్నాయి. ఇదంతా ఎలా ఉన్నా కనీసం థియేటర్లలో సూపర్ అయితే తిరువీర్ కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుంది.




# మృణాల్‌తో సినిమా చేస్తే హీరో ఔటేనా?



సినిమాల్లో పాత్రలను కొంతమంది నిజ జీవితంలో కూడా ఎంతో ఓన్ చేసుకుంటారు. తెరపై వారికి అన్యాయం జరిగితే నిజంగానే వారికేదో నష్టం జరిగినంత ఫీలవుతారు. అలాంటి ప్రభావం చూపగలిగే పాత్రలు చాలా గొప్పవి. బాలీవుడ్ భామ మృణాల్ ఠాకూర్ తెలుగులో అలాంటి పాత్రే చేసింది 'సీతారామం' చిత్రంలో. రామ్ కోసం ఆ సినిమాలో సీత పడే తపనకు ప్రేక్షకులు ఎంతగానో కదిలిపోయారు. రామ్‌ను కోల్పోయిన సీతను చూసి చివర్లో హృదయం ద్రవించి పోతుంది. తన వల్లే ఆ సినిమాలో సీతకు రామ్ దూరమయ్యాడని ఆ చిత్రంలో విష్ణు శర్మ పాత్రను పోషించిన సుమంత్.. మృణాల్‌కు సారీ చెప్పిన సంగతి తెలిసిందే. ఐతే మృణాల్.. ఇలా తన సినిమాల్లో భర్తను కోల్పోయే పాత్ర చేయడం 'సీతారామం'కే పరిమితం కాదు. అంతకుముందు హిందీ 'జెర్సీ'లోనూ ( హిందీ ) అలాంటి క్యారెక్టర్రే చేసింది. ఇప్పుడు మృణాల్ నుంచి వచ్చిన 'డెకాయిట్'లోనూ చివరికి తన లవర్‌ను కోల్పోతుంది. ఇలా కెరీర్లో ఎక్కువగా భర్త లేదా లవర్‌ను కోల్పోయే పాత్రలు చేస్తున్న నేపథ్యంలో.. తన ఫ్రెండు ఒకరు తనకు 'హజ్బెండ్ మర్డరర్' అనే పేరు పెట్టినట్లు ఒక ఇంటర్వ్యూలో వెల్లడించింది మృణాల్ ఠాకూర్. ఇలాంటి పాత్రలు ఎక్కువ అయిపోతున్న నేపథ్యంలో ఇకపై కొంచెం జాగ్రత్త పడాలేమో అన్నట్లు ఆమె వ్యాఖ్యానించింది. మరోవైపు 'సన్నాఫ్ సర్దార్-2' చిత్రంలో తనకు భర్తగా పెద్ద వయస్కుడైన చుంకీ పాండేను పెట్టడం తనకు నచ్చలేదని వ్యాఖ్యానించింది మృణాల్. ఈ సినిమాలో కొన్ని ముఖ్యమైన ఎమోషనల్ సీన్లు ఎడిటింగ్‌లో లేపేయడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సినిమా సరిగా ఆడకపోవడానికి ఇవే కారణాలన్నట్లు ఆమె మాట్లాడింది. తనకు ప్రేమించేంత ఖాళీ లేదని.. ఇప్పుడే పెళ్లి కూడా చేసుకోబోనని ఆమె ఈ ఇంటర్వ్యూలో స్పష్టం చేసింది ఈ మరాఠీ అమ్మాయి.

# పెద్ది... డేట్ ఎందుకు చెప్పలేదు?



అనుకున్నదే అయింది. 'పెద్ది' సినిమా వాయిదా పడింది. ఈ విషయాన్ని ఈ రోజు అధికారికంగా ప్రకటించేశారు. ఐతే మార్చి నెలాఖరు నుంచి వాయిదా వేసినపుడు ఏప్రిల్ 30న రిలీజ్ అంటూ కొత్త డేట్ స్పష్టంగా చెప్పిన చిత్ర బృందం.. ఈసారి మాత్రం ఆ పని చేయలేదు. ఇప్పటికే రెండుసార్లు డేట్ మార్చుకున్న నేపథ్యంలో ఇంకోసారి డేట్ చెప్పి.. అటు ఇటు అయితే జనాల్లో పూర్తిగా క్రెడిబిలిటీ కోల్పోతామన్న భయం కావచ్చు.

జూన్ నెలలో ఇంకో భారీ పాన్ ఇండియా సినిమా అయిన 'టాక్సిక్' రావాల్సి ఉంది. ఆ సినిమా విడుదల తేదీని అనుసరించే 'పెద్ది'కి డేట్ ఫిక్స్ చేయాలని అనుకుంటున్నారు. టాక్సిక్‌ను మార్చి 19 నుంచి వాయిదా వేసినపుడు.. కొత్త రిలీజ్ డేట్ జూన్ 4గా ప్రకటించారు. కానీ ఆ డేట్‌కు పక్కాగా సినిమా వస్తుందా అనే విషయంలో సందేహాలున్నాయి. 'టాక్సిక్' చిత్రాన్ని ప్రొడ్యూస్ చేసిన కేవీఎన్ ప్రొడక్షన్స్ సంస్థే.. విజయ్ చిత్రం 'జననాయగన్'ను కూడా నిర్మించింది. ఆ సినిమా అనివార్య కారణాలతో వాయిదా పడ్డ సంగతి తెలిసిందే. దాని రిలీజ్ విషయంలో చాలా చిక్కుముడులు ఉన్నాయి. వాటన్నింటినీ పరిష్కరించుకుని ఏ తేదీన రిలీజ్ చేస్తారు అన్నదాన్ని బట్టే 'టాక్సిక్' విడుదల కూడా ఆధారపడి ఉంది. కాబట్టి ఈ రెండు చిత్రాల వ్యవహారం ఒక కొలిక్కి వస్తేనే.. 'పెద్ది'ని ఎప్పుడు రిలీజ్ చేయాలన్నది నిర్ణయం అవుతుంది. అందుకే ప్రస్తుతానికి జూన్ రిలీజ్ అని మాత్రమే చెప్పారు. ఈసారి డేట్ చెబితే పక్కాగా ఆ తేదీకి రావాల్సిందే కాబట్టి.. ఎందుకైనా మంచిదని ఆచితూచి వ్యవహరిస్తోంది చిత్ర బృందం. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వి కపూర్ నటిస్తోంది. శివరాజ్ కుమార్, జగపతిబాబు ముఖ్య పాత్రలు పోషించారు. ఏఆర్ రెహమాన్ సంగీతం, రత్నవేలు ఛాయాగ్రహణం సమకూరుస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీస్ సంస్థతో కలిసి వృద్ధి సినిమాస్,



# బిజినెస్ న్యూస్



## లాభాల్లో ప్రారంభమై నష్టాల్లో ముగిసిన సూచీలు




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. యుద్ధం త్వరలో ముగియొచ్చన్న ట్రంప్ వ్యాఖ్యలతో ఉదయం భారీ లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. తర్వాత అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. ముఖ్యంగా బ్యాంక్, ఆటోషేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. అమెరికా-ఇరాన్ చర్చల పురోగతిపై ఉన్న అనిశ్చితి కూడా ప్రభావం చూపింది. సెనట?క్స్ ఇంట్రాడే గరిష్ఠాల నుంచి వెయ్యి పాయింట్ల మేర పతనమైంది. సెన్సెక్స్ ఉదయం 78,677.56 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,111.24) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,730.32 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మధ్యాహ్నం తర్వాత యూటర్న్ తీసుకున్న సూచీ.. 77,674.93 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 122.56 పాయింట్ల నష్టంతో 77,988.68 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 34.55 పాయింట్ల నష్టంతో 24,196.75 వద్ద ముగిసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 93.22గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, కోటక్ మహీంద్రా బ్యాంక్ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. ట్రెంట్, ఎటర్నల్, అదానీ పోర్ట్స్, బీఈఎల్, ఇన్ఫోసిస్ స్టాక్స్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 96.30 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4808 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## ధరలు పెంచిన HUL.. లిరిల్, డవ్, పియర్స్ సబ్బులు ప్రియం

ప్రముఖ ఎఫ్‌ఎంసీజీ కంపెనీ హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ సబ్బుల ధరలను పెంచేసింది. ముడి సరకు ధరలు, ప్యాకేజింగ్ ఖర్చులు పెరగడంతో ధరల పెంపు చేపట్టినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా లిరిల్, పియర్స్, డవ్ వంటి సబ్బుల ధరలు 100 గ్రాములకు రూ.2-3 చొప్పున పెరిగాయి. అంటే సుమారు 3-5 శాతం పెరుగుదల కనిపించింది. తాజా ధరల సవరణతో లిరిల్ 100 గ్రాముల బార్ రూ.41కు చేరింది. పియర్స్ రూ.42, డవ్ సీరమ్ సోప్ రూ.60, డవ్ పింక్ సోప్ రూ.70కి పెంచింది. సబ్బులతో పాటు సర్ఫ్, రెడ్ లేబుల్ వంటి ఇతర ఉత్పత్తులూ ఈ జాబితాలో ఉన్నాయి. గతేడాది జీఎస్టీ రేట్ల సవరణతో ఉత్పత్తుల ధరలు తగ్గించిన హెచ్‌యూఎల్.. ఇరాన్ యుద్ధ ప్రభావంతో ధరలను పెంచేసింది. ముఖ్యంగా సబ్బుల తయారీలో కీలక ముడి పదార్థమైన పామ్ ఫ్యాటీ యాసిడ్ డిస్టిలేట్ (గ్రాఖీూణ) ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో హెచ్‌యూఎల్ ఈ నిర్ణయం తీసుకుంది. సరఫరా కొరత, పామాయిల్ ధరల్లో ఒడుదొడుకుల కారణంగా ఇటీవల కాలంలో పీఎఫ్‌ఏడీ ధరలు విపరీతంగా పెరిగాయి. అదే సమయంలో పశ్చిమాసియాలో నెలకొన్న భౌగోళిక ఉద్రిక్తతలు రసాయన ముడి పదార్థాల ధరలు పెరిగాయి. దీనికితోడు సప్లయ్ చైన్ అంతరాయాలు, రవాణా ఖర్చులు, ఇంధన ఖర్చులు కూడా పెరిగాయని హెచ్‌యూఎల్ పేర్కొంది. కమొడిటీ ధరలు, క్రూడ్, పామాయిల్, ప్లాస్టిక్ ధరల పెరుగుదలతో ఎంపిక చేసిన ఉత్పత్తుల ధరలు పెంచామని, వినియోగదారులపై అధిక భారం పడకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు హెచ్‌యూఎల్ ప్రతినిధి పేర్కొన్నారు.

## 19% ప్రీమియంతో విప్రో రూ.15 వేల కోట్ల బైబ్యాక్



: ప్రముఖ ఐటీ సేవల సంస్థ విప్రో షేర్ల బైబ్యాక్‌ను ప్రకటించింది. రూ.15 వేల కోట్లతో షేర్లను తిరిగి కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించింది. ఒక్కో షేరును రూ.250 చొప్పున కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించింది. గురువారం నాటి స్టాక్ క్లోజింగ్ ధరతో (రూ.210) పోలిస్తే ఇది 19 శాతం అధికం కావడం గమనార్హం. మొత్తం 60 కోట్ల షేర్లను కొనుగోలు చేయనున్నట్లు కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇచ్చింది. కంపెనీ పెయిడ్ అప్ షేర్ క్యాపిటల్‌లో 5.7 శాతానికి ఇది సమానమని, రూ.15 వేల కోట్లు మించకుండా బైబ్యాక్ చేపట్టనున్నట్లు కంపెనీ వెల్లడించింది. టెండర్ రూట్‌లో ఈ బైబ్యాక్ చేపట్టనున్నట్లు విప్రో తెలిపింది. రికార్డు తేదీ నాటికి విప్రో షేర్లు కలిగిన వాటాదారులు ఈ బైబ్యాక్‌లో పాల్గొనేందుకు అనుమతిస్తామని పేర్కొంది. ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూపు సభ్యులు ప్రతిపాదిత బైబ్యాక్‌లో పాల్గొనేందుకు సంకేతాలు ఇచ్చారని తెలిపింది. రికార్డు తేదీ వివరాలను త్వరలో వెల్లడిస్తామంది. 2019లో రూ.10,500 కోట్లు, 2020 నవంబరులో రూ.9,500 కోట్లు, 2023లో రూ.12వేల కోట్లతో విప్రో బైబ్యాక్ చేపట్టింది. తాజా బైబ్యాక్ విప్రో చరిత్రలో భారీ బైబ్యాక్‌గా నిలవనుంది. మరోవైపు విప్రో తన త్రైమాసిక ఫలితాలను కూడా గురువారం ప్రకటించింది. 2025-26 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో ఏకీకృత నికర లాభం 2 శాతం క్షీణించి రూ.3502 కోట్లకు పరిమితమైంది. సమీక్షా త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 8 శాతం వృద్ధితో రూ.24,236 కోట్లుగా నమోదైంది. అంతకుముందు త్రైమాసికంతో పోల్చినప్పుడు విప్రో లాభంలో 12 శాతం వృద్ధి నమోదు కావడం గమనార్హం.

## బిందీ-తిలకం' అది పాత సర్క్యులర్.. స్పందించిన సీఈఓ



తన సిబ్బంది మతపరమైన గుర్తులు ధరించవద్దని ప్రముఖ కళ్లజోళ్ల విక్రయ సంస్థ లెన్స్‌కార్ట్ ఆదేశించిందంటూ ఒక సర్క్యులర్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. అది తీవ్ర చర్చకు దారితీసింది. ఈ వివాదంపై సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ పీయూష్ బన్సల్ (గావఎబంష్త్ర ధీఖఅయిశ్రీ) స్పష్టత ఇచ్చారు. ఇంతకీ ఏం జరిగిందంటే..? లెన్స్‌కార్ట్ సిబ్బంది స్టైల్ గైడ్ అంటూ నెట్టింట్లో కొన్ని పాయింట్లు వైరల్ అయ్యాయి. వాటి ప్రకారం.. తన స్టోర్లలో సిబ్బంది నలుపు రంగు హెడ్‌స్కార్ఫ్, నలుపు తలపాగాలు ధరించడానికి అనుమతి ఉంది. తిలకం, బిందీ పెట్టుకోవడానికి మాత్రం అనుమతి లేదు. ఈ పాయింట్లు నెట్టింట్లో చక్కర్లు కొట్టడంతో తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. మతపరమైన పక్షపాతం చూపిస్తున్నారంటూ కొందరు నెటిజన్లు పోస్టులు పెట్టారు. ఈ వ్యవహారంపై బన్సల్ ఎక్స్ వేదికగా స్పష్టత ఇచ్చారు. "లెన్స్‌కార్ట్‌కు సంబంధించి ఒక అసత్యప్రచారం జరుగుతోంది. బిందీ, తిలకం సహా ఎలాంటి మతపరమైన వ్యక్తీకరణలపైన కూడా మా సంస్థలో ఆంక్షలు లేవు. మేం ఎప్పటికప్పుడు మా మార్గదర్శకాలను సమీక్షిస్తూనే ఉంటాం. పాత విధానాలు ప్రస్తుత పరిస్థితులను ప్రతిబింబించవు. ఈ గందరగోళం పట్ల క్షమాపణలు కోరుతున్నాం" అని ఒక ప్రకటన విడుదల చేశారు.

# కేసుల దర్యాప్తును సవాలుగా తీసుకోండి: ఎస్పీ



**విజయనగరం, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్):** నేరస్వభావం మారుతుండడంతో కొత్తతరహా కేసులు నమోదవుతున్నాయని ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. ఈ తరుణంలో కేసుల దర్యాప్తును సవాలుగా తీసుకోవాలని అధికారులకు సూచించారు. బుధవారం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. దర్యాప్తులో ఉన్న వివిధ కేసులు, చార్జిషీట్ల సమీక్ష చేశారు. అనంతరం ఎస్పీ మట్లాడుతూ కేసుల మిస్టరీలను ఛేదించేందుకు సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు. సోషల్ మీడియా దుర్వినియోగం.. వ్యక్తిత్వ హననానికి పాల్పడటం వంటివి తీవ్రంగా పరిగణించా లన్నారు. గంజాయి నియంత్రణ, మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

క్షేత్రస్దాయిలో నిఘా వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సాక్ష్య యాప్‌ను వినియోగించుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సౌమ్య లత, డీఎస్పీలు గోవిందరావు, ఎస్. రాఘవులు, వీరకుమార్, న్యాయసలహాదారులు వై.పరశురాం, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫెయిల్ ...

## చెరువులో దూకి విద్యార్థి ఆత్మహత్య





**చాపాడు(మైదుకూరు) ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్):** ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో ఫెయిల్ అవ్వడంతో మనస్తాపం చెందిన విద్యార్థి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం కడప జిల్లా మైదుకూరులో జరిగింది. మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన జి.హరి ఈశ్వర్ (18) సమీపంలోని చెరువులో పడి మృతి చెందాడు. మృతుడు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం ఫలితాలు విడుదలయ్యాయి. ఫైయిల్ అయినట్లు సమాచారం. అలాగే ఈశ్వర్ తండ్రి మునెయ్య ఆరోగ్య పరిస్థితి సరిగా లేదు. ఫలితాలు విడుదల అయిన తరువాత ఈశ్వర్ ఇంటి నుంచి వెళ్ళిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జన గణనపై శిక్షణ తరగతులు



**ఆలమూరు (కోనసీమ) ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్):** మండల పరిషత్ కార్యాలయంలో జన గణన పై ఏమ్యునరేటర్లకు గురువారం రెండవ రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ ఉపాధ్యాయులు జి.ఎస్.చక్రవర్తి, వై.వి.వి.రమణలు మాట్లాడుతూ మండల పరిధిలోని ఏమ్యున రేటర్లకు మూడు విభాగాలుగా విభజించి శిక్షణ పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు సుమారు 50 మంది ఈ శిక్షణకు హాజరవుతున్నట్లు వారు తెలిపారు.

ఇందులో భాగంగా జన గణనకు సంబంధించి అన్ని విషయాలను శిక్షకులకు పూర్తిస్థాయిలో వారు వివరించారు. ఈ కార్యక్రమంలో డీటీ మంగారావు, ఆర్ ఐ రామయమ్మ, బి గుమస్తా సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శులు, ఏమ్యునరేటర్లు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎం.వి.ఎస్.ప్రసాద్ ఎంపిక కావడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేసిన పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు



**కొయ్యూరు, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్):** తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎం.వి.ఎస్. ప్రసాద్, ఎంపిక కావడం పట్ల కొయ్యూరు మండల పరిధిలోని పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్య కర్తలు హర్షాతి రేకాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు సీనియర్ నాయకులు కాకూరు చందర్రావు, దుచ్చరి చిట్టి బాబు, మరియు గాడి శ్రీరామ్ మూర్తి ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు నాయుడు కు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు,ధన్యవాదాలు తెలిపారు.: పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు తెలుగుదేశం పార్టీలో ఎప్పుడూ సరైన గుర్తింపు ఉంటుందని ఈ నియామకం ద్వారా మరోసారి నిరూపిందమైందన్నారు. ఎం.వి.ఎస్. ప్రసాద్ సామర్థ్యాన్ని గుర్తించి, ఆయనకు రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు అప్పగించిన పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు గారికి కొయ్యూరు మండల నాయకత్వం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాము. పార్టీ బలోపేతానికి బాటలు: ఎం.వి.ఎస్. ప్రసాద్‌కి ఉన్న రాజకీయ అనుభవం, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా మన ప్రాంతంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టనున్న ఎం.వి.ఎస్. ప్రసాద్‌కి వారు హృదయ పూర్వక అభినందనలు మండల పార్టీ అధ్యక్షుడు కాకూరు చందర్రావు, మాజీ జడ్పిటిసి గాడి శ్రీరామ్మూర్తి, సొసైటీ మాజీ అధ్యక్షులు దుచ్చరి చిట్టిబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ కళలకు రెక్కలు తొడిగే అద్భుతమైన వేదిక ఈ జాబ్ మేళా

## అవంతి కళాశాలల చైర్మన్ ముత్తంశెట్టి

**భీమునిపట్నం, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్):** వివిధ రంగాల్లో ఉపాది అవకాశాలను అన్వేషించాలనుకునే పట్ట బద్రులకు ఒక ముఖ్యమైన వేదికగా అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలిజికల్ అకాడమి బోగాపురం క్యాంపస్ లో అవంతి కళాశాల అదినేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "అవంతి భారీ జాబ్ మేళా" నిర్వహించారు. ఈ జాబ్ మేళా లో టీ.వీ.యస్,ఫాక్స్కన్,ఎంపినోల్ ,అపోలో టైర్స్ లిమిటెడ్,ఇండో - మిమ్,టాటా ఎలక్ట్రానిక్స్,ఇసాన్ ఎక్స్పీరియన్స్,టి.ఎచ్.కే.కన్సన్ ట్రెక్స్,కాజెంట్ ఈ సొల్యూషన్స్ లిమిటెడ్,డబ్లూ. ఎన్.యస్, ఎ.యమ్.సిస్,నోవల్ ఫేటెంట్ సర్వీస్,తదితర 15 ప్రముఖ కంపేనీలు పాల్గొన్నాయి .అవంతి ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కళాశాల ల చైర్మన్ అవంతి మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకునెందుకు ఇటువంటి జాబ్ మేళా లు ద్వారా లభించే మంచి అవకాశాలు ను సద్వినియోగం కోవాలని సూచించారు. నిరుద్యోగులకు మెరుగైన ఉపాది కల్పించాలనే ఉద్దేశంతో ఈ జాబ్ ఫెయిర్ నిర్వహిస్తున్నామని అన్నారు. కంపెనీ సీఈఓ లు మాట్లాడుతూ "మీ కలలకు రెక్కలు తొడిగే అద్భుతమైన వేదిక ఈ అవంతి జాబ్ మేళా. కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా, మీలోని నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే అవకాశంగా దీన్ని భావించండి. సరైన ఆశయం, కష్టపడే తత్వం ఉన్న యువత కోసం మా సంస్థ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయండి - విజయం మీదే అని అన్నారు. మారుతున్న కాలంతో పాటు మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకోగల సామర్థ్యం నేటి యువతకు అవసరం. ఈ జాబ్ మేళా ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను మా సంస్థలోకి ఆహ్వానిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఇక్కడ మీరు పొందేది కేవలం జీతం మాత్రమే కాదు, మీ కెరీర్‌ను నిర్మించుకునే ఒక గొప్ప పునాది.అని తెలిపారు."అవంతి కళాశాల విద్యార్థులలో ఉన్న క్రమశిక్షణ, నేర్చుకోవాలనే తపన మాకు బాగా తెలుసు. అందుకే మా కంపెనీకి అవసరమైన రేపటి నాయకులను వెతుక్కుంటూ మేము ఇక్కడికి వస్తున్నాం. మీ ప్రతిభను నిరూపించుకోండి, మాతో కలిసి ప్రయాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించండి." హితవు పలికారు.అవంతి విద్యా సంస్థల డీన్ (ప్లేస్ మెంట్) డా.శ్రీనివాసరావు మాట్లాడుతూ అవంతి కళాశాల లో భవిష్యత్తు లో మరిన్ని మెగా జాబ్ మేళా లు నిర్వహించి నిరుద్యోగులకు,కంపెనీలకు మద్య వారథిగా కొనసాగుతామని తెలిపారు.అనంతరం ఇంటర్వ్యూ లో 500 మంది నిరుద్యోగులు హాజరుకాగా అర్హత సాధించిన 200 మందికి అవంతి శ్రీనివాసరావు ఉద్యోగం నియామక పత్రాలు ను అందించారు.ఈ కార్యక్రమం లో వైస్ కె.బాస్కర్ రావు,కళాశాల ప్రతినిది ముత్తంశెట్టి మహేష్,ఏఓజి ఆశోక్ కుమార్,వివిద విబాగాల అతిథులు, బోదన,బోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# 23 వ రోజు కు జిజిహెచ్ ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ రిలే నిరాహార దీక్షలు



**కాకినాడ, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్):** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి, రంగరాయ వైద్య కళాశాలలో సెక్యూరిటీ సేవలందిస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీతాలు పెంచాలని, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, అక్రమంగా విధులకు దూరం చేసిన గార్డ్స్ ని డ్యూటీలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జిజిహెచ్ సెక్యూరిటీ కార్యాలయం వద్ద మార్చి 25 న ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు 23వ రోజైన గురువారం కూడా నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు మట్టా హరనాథ్, పోర్ట్ యూనియన్ నాయకుడు ఆవుల కాశి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు లంకే ధర్మ మాట్లాడుతూ జిజిహెచ్ లో గత 20 సంవత్సరాలు గా సెక్యూరిటీ కాంట్రాక్ట్ పద్ధతిలో నడుస్తుందన్నారు. కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ వారు సిఐటియు అనుబంధ సభ్యులను 5 గురిని విధులకు దూరం చేసారన్నారు. 23 రోజులుగా రిలే నిరాహారదీక్ష చేస్తున్నామన్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం ఒక్కో సెక్యూరిటీ గార్డ్ నెల జీతం లో సుమారు 2300 రూ. కాజేస్తున్నారని విమర్శించారు. గత చాలా కాలంగా అమలవుతున్న క్యాజువల్ లీవులు పూర్తిగా రద్దు చేసారన్నారు. దీనిపై విచారించి కార్మికులకు న్యాయం చేయాల్సిన జిజిహెచ్ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. అదేవిధంగా సెక్యూరిటీ కాంట్రాక్ట్ యాజమాన్యం కూడా కార్మిక శాఖ ఆదేశాలు కూడా అమలు చేయడం లేదన్నారు. ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ కి నేటికీ ఫిబ్రవరి నెల జీతం జమ చేయలేదన్నారు. కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ ఎం.డి. రాజశేఖరరెడ్డి తో ఫోన్ లో సంప్రదించగా వచ్చే వారం కాకినాడ వస్తున్నట్లు తెలిపారన్నారు. 23 వ రోజు దీక్షల్లో సెక్యూరిటీ గార్డ్స్ లంకే ధర్మ, కె.భాగ్యలక్ష్మి, శేరు దుర్గ, పోతుల దేవి, ఎస్. శివగంగ లు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ లతో పాటు అప్పన్న, బాలరాజు, శ్రీనివాస్, సోమరాజు , ధర్మారావు వల్ల ఆదినారాయణ, సురేష్, సత్యవతి , కృష్ణవేణి, రమేష్, కెవై కుమారి, రోజా, దేవి తదితరులు పాల్గొన్నారు.

# జాతరలో ఘర్షణ - ముగ్గురికి జైలు శిక్ష



**బైరెడ్డిపల్లి (చిత్తూరు) ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్):** మండలంలోని కామిదొడ్డి గంగమ్మ జాతరలో చోటుచేసుకున్న ఘర్షణ కేసుకు సంబంధించి ముగ్గురికి కోర్టు జైలుశిక్ష విధించింది. ఆదివారం జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల మేరకు ... జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన దుకాణం వద్ద పలమనేరు ప్రాంతానికి చెందిన శరణ్ కుమార్, చంద్రశేఖర్, సుందరేష్ పరస్పరం గొడవకు దిగారు. మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీయడంతో అక్కడున్న ప్రజలు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బైరెడ్డిపల్లి ఎస్సై చందన ప్రియ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఘర్షణకు దిగిన ముగ్గురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి పలమనేరు న్యాయస్థానానికి తరలించారు. కేసును విచారించిన జుడీషియల్ కోర్టు న్యాయమూర్తి వాదనలు విన్న అనంతరం ముగ్గురికి 15 రోజులు జైలుశిక్ష విధించినట్లు అధికారులు తెలిపారు. అనంతరం వారిని మదనపల్లి సబ్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై చందన ప్రియ మాట్లాడుతూ .... జాతరలు వంటి వేడుకల్లో ప్రజలు శాంతియుతంగా వ్యవహరించాలని, గొడవలకు దిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి అశాంతి సృష్టించకుండా, ఐకమత్యంతో పండుగలను జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.

# అక్రమ విద్యుత్ కనెక్షన్లు తొలగించాలి

**ఆత్మకూరు, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్):** వన్యప్రాణుల సంరక్షణలో భాగంగా పంట పొలాల్లో అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ కనెక్షన్లను తొలగించేందుకు విద్యుత్, అటవీశాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఆత్మకూరు టైగర్ ప్రాజెక్ట్ డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్ అప్పావ్ సూచించారు. ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని బైర్లూటి ఎకో టూరిజంలో విద్యుత్, అటవీశాఖల అధికారులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025 డిసెంబరు 5న జరిగిన సమావేశంలోని పలు అంశాలపై చర్చించినట్లు చెప్పారు. ప్రత్యేకించి అటవీ సమీప, వ్యవసాయ క్షేత్రాల్లో వేటగాళ్లు అక్రమ విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేసి వన్యప్రాణులకు ముప్పు కలిస్తున్న ఘటనలు తమ దృష్టికి వచ్చాయన్నారు. వీటి నియంత్రణ కోసం గత మూడేళ్ల వ్యవధిలోని ఫీడర్లు, వారి ట్రిప్పింగ్ డేటాను ఈ నెల 25వ తేదీలోగా తమకు సమర్పించాలని విద్యుత్‌శాఖ అధికారులకు సూచించారు. అలాగే వన్యప్రాణులకు ప్రమాదం పొంచి ఉండే ప్రాంతాల్లో అమర్చిన అక్రమ విద్యుత్ కనెక్షన్లను తొలగించాలని తెలిపారు. అదేక్రమంలో ఆయా ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించే దిశగా ఆయా శాఖల అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆకాంక్షించారు. అలాగే వన్యప్రాణులకు విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు వీలుగా అన్ని తీసుకోనున్నట్లు వెల్లడించారు.



# అనంతపురం వ్యవసాయ డివిజన్ ఏడిఏ గా

## ఏ.వెంకట కుమార్ బాధ్యతలు స్వీకరణ

**అనంతపురం, ఏప్రిల్ 16 (నేటి మన దేశమ్):** అనంతపురం వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులుగా ఏ. వెంకట కుమార్ గురువారం స్థానిక కక్కలపల్లిలోని రైతు సేవా కేంద్రం లో బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు అనంతపురం మండల వ్యవసాయ అధికారిగా ఉన్న ఏ.వెంకట కుమార్ కు అనంతపురం ఏడి ఏ గా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం పాఠకులకు విదితమే. నూతన అనంతపురం డివిజన్ ఏడిఏ గా ఏ.వెంకటా కుమర్ బాధ్యతలు చేపట్టిన కార్యక్రమంలో ... పలువురు ఎరువులు డీలర్లు, అనంతపురం వ్యవసాయ డివిజన్ లోని మండల వ్యవసాయ అధికారులు శ్యాంసుందర్ రెడ్డి, సోమశేఖర్, శుభకుమార్, సాంకేతిక వ్యవసాయ అధికారి సాయిలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ లావణ్య, వ్యవసాయశాఖ మినీ స్టీరియల్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసి డెంట్ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రంలో మ్యాంగో జ్యూస్ పంపిణీ చేసిన తెలుగుదేశం నాయకులు



**మచిలీపట్నం ఏప్రిల్16 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మూడవ డివిజన్, పురప్రజల సహకారంతో వలందపాలెం మెయిన్ రోడ్డు పై చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రం దాత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రెండవ డివిజన్ టిడిపి ఇంచార్జ్ కేబుల్ ప్రసాద్ 250 లీటర్స్ మ్యాంగో జ్యూస్ చలివేంద్రం దగ్గర పంపిణీ చేశారు. అలానే ప్రతిరోజు చలివేంద్రంలో మూడో వార్డుకు సంబంధించిన దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు . పూర్వీకుల పేరు పై గానీ, పుట్టినరోజు , పెళ్లిరోజు సందర్భంలో ఎవరైనా దాతలు, ఈ యొక్క చలివేంద్రంలో స్వచ్ఛందం గా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ వంకా వెంకటేశ్వరరావు , రెండవ డివిజన్ టిడిపి ఇంచార్జ్ కేబుల్ ప్రసాద్ , మూడవ డివిజన్ టిడిపి ఇంచార్జ్ యూనివర్సిటీ సురేష్ (చిన్నం), టిడిపి సీనియర్ నాయకులు బాలాజీ సింగ్ , అంకెం రాంజీ , విజయ డైరీ మౌలాలి ,హెరిటేజ్ రంజాన్ , బాజీ ,శానిటేషన్ సిబ్బంది రాము, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ డివిజనల్ మేనేజర్ కు శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది



**మచిలీపట్నం ఏప్రిల్16 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** భారత జీవిత బీమా సంస్థకు సీనియర్ డివిజనల్ మేనేజర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన నున్న నాగేశ్వరరావు ను లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులందరూ కలసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. సమ్మెట రాంబాబు, సమ్మెట శ్రీనివాసరావు,ఓలేటి చంద్రశేఖర్ పి. దుర్గా నందన రావు, కోటేశ్వరరావు, సిహెచ్ ఎండి కోటేశ్వరరావు, ఏ. గోవింద్ లు పాల్గొన్నారు.

## ఉర్దూ అకాడమీ సెంటర్ల సందర్శన : చంద్రబాబుకు కృతజ్ఞతలు



**రాయలసీమఏప్రిల్16 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్ పఠాన్ ఖాదర్ ఖాన్, చైర్మన్ ఫారూక్ శుబ్లీ సూచన మేరకు రాయలసీమలోని ఉర్దూ అకాడమీ సెంటర్లను సందర్శించారు. మైనారిటీ సంక్షేమం, ఉర్దూ అకాడమీ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఆయన ప్రశంసించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులకు సాంకేతిక విద్య అందించేందుకు సుమారు 3 కోట్ల రూపాయలతో కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగూర్ వలి, నిమ్మనపల్లి సాజిద్, బావాజాన్ పాల్గొన్నారు. ఈ సందర్శన అన్నమయ్య జిల్లా, మదనపల్లెలో జరిగింది.

## పోలీస్ స్టేషన్‌కు సీసీటీవీ కెమెరాల వితరణ



**రాప్తాడు ఏప్రిల్16 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి సర్కిల్ పోలీస్ కార్యాలయం పరిధిలోని చెన్నె కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌కు, సిఎస్ఆర్ ఫండింగ్ కింద 7 లక్షల విలువైన సీసీటీవీ కెమెరాలు, సిమ్ కార్డులు, సోలార్ ప్యానెల్ ను గురువారం అందజేశారు. సికేపల్లికి చెందిన రామ్మూర్తి, తన తల్లి ముత్యాలమ్మ చేతుల మీదుగా ఈ వితరణ చేశారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ ఈ పరికరాలను స్వీకరించారు. సోషల్ రెస్పాన్సిబిలిటీగా ఈ సహాయం చేసిన దాత రామ్మూర్తికి ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దాత తల్లి ముత్యాలమ్మను జిల్లా ఎస్పీ శాలువాతో సత్కరించి సన్మానించారు.

## ప్రభుత్వ ఆశయాలకు నిదర్శనం... ప్రభుత్వ లేడీ యాంప్తుల్ కళాశాల ఫలితాలు..



**మచిలీపట్నం ఏప్రిల్16 ( నేటిమనదేశమ్ ప్రతినిధి) :** ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థినులకు గురువారం మచిలీపట్నం ప్రభుత్వ లేడీ యాంప్తుల్ బాలిక కళాశాలలో అభినందనలు జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు లంకిశెట్టి బాలాజీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లంకి శెట్టి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా రంగంలో నూతన విద్య సంస్కార్ణాలు కు మచిలీపట్నం లేడీయాంప్తిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సాధించిన ఇంటర్మీడియట్ ఫలితాలు రుజువు చేశాయని అన్నారు. స్థానిక లేడీ యాంప్తిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఈ సంవత్సరం జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించినందుకు, 95%కంటే ఎక్కువ మార్కులు సాధించిన 30 విద్యార్థులను అభివృద్ధి కమిటీ సభ్యులు లంకిశెట్టి బాలాజీ మచిలీపట్నం సిటీ కేబుల్ డైరెక్టర్ కోల్లు జ్ఞాన సాయి ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ పి.లక్ష్మి మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన కళాశాలలో చరిత్ర సృష్టించిన విద్యార్థుల వెనుకాల అధ్యాపకులు పాత్ర అభినందనీయం అన్నారు. కేవలం అతి తక్కువ ఫీజుతో ప్రభుత్వమే యూనిఫారం పుస్తకాలు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలియజేశారు జిల్లాలో గల ఏకైక మహిళ జూనియర్ కళాశాల నేడు కార్పొరేటు కళాశాలకు దీటుగా ఫలితాలు అందించిందని అన్నారు. కొల్లు జ్ఞానసాయి మాట్లాడుతూ 25 సంవత్సరాలనుండి తన తండ్రి కొల్లు శ్రీనివాస్ ఎన్నో రకాలుగా కళాశాల అభివృద్ధి కోసం విద్యార్థినిల సంక్షేమం కోసం పలు సహాయసహకారాలు అందిస్తున్నారని విద్యార్థులు ఈ విధంగా ప్రతిభ కనబరిచినందుకు అయన అభినందించారు. ఈ కార్యక్రమం లో ఎన్. ఎస్. ఎస్.ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరనాధ్ బాబు అధ్యాపకులు హిరణ్మయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద నివారణ చర్యల పై అగ్నిమాపక సిబ్బంది



**మచిలీపట్నం ఏప్రిల్16 ( నేటిమనదేశమ్ ప్రతినిధి) :** అగ్నిమాపక వారోత్సవములలో భాగంగా మూడొవ రోజు గురువారం మచిలీపట్నంలో పలు అపార్ట్ మెంట్స్ ప్రజలకు అగ్నిప్రమాద నివారణ చర్యలు, జాగ్రత్తల గురించి అవగాహన నిర్వహించారు. అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న ప్రజలకు అగ్నిమాపక అధికారులు ప్రమాద నివారణ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి నివాసం వద్ద అగ్నిమాపక ప్రమాద నివారణ లో అత్యవసరంగా సంప్రదించాల్సిన నెంబర్లను పోస్టర్ రూపంలో అంటించారు. గృహాలలో ఫైర్ సేఫ్టీ పై మహిళలకు అవగాహనా సదస్సును నిర్వహించారు. అగ్నిమాపక సిబ్బంది రసాయనిక అగ్నిమాపక సాధనములతో అగ్నిప్రమాదములను ఎలా నియంత్రించాలో డెమో చేసి చూపించారు. అలానే అగ్ని ప్రమాదాలను ఎలా ఎదుర్కోవాలో మహిళలతో ప్రదర్శన చేయించారు. ఈ కార్యక్రమం లో సహాయ జిల్లా అగ్ని మాపక అధికారి వారు ఎ. రమణ రెడ్డి , ఏ. వేంకటేశ్వర రావు , పి జకరయ్య , కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## పోలీసులకు చెబితే న్యాయం జరగదనే అపోహ వీడాలి: ఎస్పీ విక్రాంత్



**కర్నూలు టౌన్ ఏప్రిల్16 ( నేటిమనదేశమ్ ప్రతినిధి) :** మహిళలకు ఉపయోగపడే చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. కర్నూలు మెడికల్ కళాశాల విద్యార్థులకు కళాశాల ఆడిటోరియంలో ఎస్పీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. చట్టాలపై న్యాయవాదులు.. వైద్యులు, వైద్య విద్యార్థులకు వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ.. మహిళలపై వేధింపులు, హింస, లైంగిక దాడులు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. బాధితులు కుడా పోలీసులను సంప్రదిస్తే వారికి తప్పక న్యాయం జరుగుతుందన్నారు. పోలీసులకు చెబితే పరువు పోతుందని, న్యాయం జరగదన్న అపోహలు విడాలన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఉపయోగపడే చట్టాలపై అవగాహన కల్పించేలా ఏర్పాటు చేసిన ర్యాలీని ఎస్పీ ప్రారంభించారు.

## 'సెల్ఫ్ ఎన్యూమరేషన్'ను పూర్తి చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం ఏప్రిల్16 ( నేటిమనదేశమ్ ప్రతినిధి) :** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన-2027 ప్రక్రియలో భాగంగా ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలోని తన నివాసంలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. దేశవ్యాప్తంగా ఇవాళ్టి నుంచి (ఏప్రిల్ 16) ప్రారంభమైన ఇళ్ల జాబితా, ఇళ్ల గణన తొలి విడత కార్యక్రమంలో భాగంగా ఆయన అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ గణనలో పాల్గొని దేశాభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రజలే తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునేలా కేంద్ర ప్రభుత్వం కల్పించిన ఈ 'స్వీయ గణన' (సెల్ఫ్ ఎన్యూమరేషన్) అద్భుతమైన అవకాశమన్నారు. దీనివల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా కచ్చితమైన వివరాలు నమోదవుతాయని పేర్కొన్నారు. ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు అందుబాటులో ఉండే ఈ డిజిటల్ విధానాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నమోదు పూర్తి చేసిన తర్వాత వచ్చే ఐడీ (×ఐ)ని భద్రపరుచుకోవాలని సూచించారు

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి: సీఐ వైవి రమణయ్య



**పర్చూరు ఏప్రిల్16 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** గురువారం ఇంకొల్లులో ద్విచక్ర వాహనదారులకు శిరోరక్షణ ప్రాణ రక్షణ కార్యక్రమం నిర్వహించారు. సీఐ వైవి రమణయ్య ఆధ్వర్యంలో ఎస్సై జి సురేష్ కొనికి రోడ్లు వే బ్రిడ్జి వద్ద వాహనదారులకు హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని, లేదంటే వెయ్యి రూపాయల జరిమానా విధిస్తామని తెలిపారు. ఏఎస్ఐ నాగలక్ష్మి ఆధ్వర్యంలో కనకదుర్గోడులో కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలతో సహా అందరూ హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని తెలియజేశారు

## చీరాల టూ టౌన్ సీఐగా శశికుమార్ బాధ్యతలు: శాంతి భద్రతలే ప్రథమ ప్రాధాన్యం




**చీరాల ఏప్రిల్16 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** చీరాల టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు నూతన సీఐగా శశికుమార్ బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని, నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ప్రజలకు భద్రత కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, వారితో సాన్నిహిత్యం పెంపొందించి విశ్వాసం సాధిస్తామని పేర్కొన్నారు. గతంలో ప్రకాశం జిల్లా ఎస్పీ, ఎస్టీ సెల్‌లో సీఐగా పనిచేసిన శశికుమార్, బాపట్ల, చీరాల ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఇబ్రహీంపట్నం కూలింగ్ కెనాల్‌లోకి దూకిన మహిళను కాపాడిన క్రైమ్ ఎస్సై...



**నందిగామ ఏప్రిల్16 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురైన ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఇబ్రహీంపట్నంలో చోటు చేసుకుంది. కొండపల్లికి చెందిన ఆ మహిళ తీవ్ర ఆవేదనతో ఇబ్రహీంపట్నం కూలింగ్ కెనాల్‌లోకి దూకింది. ఇదే సమయంలో అటుగా వెళుతున్న క్రైమ్ ఎస్సై సేనాపతి ఆమెను గమనించి వెంటనే అప్రమత్తమయ్యారు. క్షణాల్లో స్పందించిన ఎస్సై సేనాపతి స్థానికుల సహకారంతో కెనాల్‌లోకి దిగి మహిళను సురక్షితంగా బయటకు తీశారు. అనంతరం ఆమెకు ప్రాథమిక సహాయం అందించి, ఆత్మస్థైర్యం కల్పించారు. ఈ ఘటనతో అక్కడి ప్రజలు ఒక్కసారిగా కలవరపడ్డారు. తర్వాత మహిళకు కౌన్సిలింగ్ నిర్వహించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకున్న తర్వాత మహిళను వారికి అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, వ్యక్తిగత సమస్యలతో ఇలాంటి తీవ్ర నిర్ణయాలు తీసుకోకూడదని, ఎలాంటి సమస్యలైనా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఎస్సై సేనాపతి చూపిన చాకచక్యం, మానవత్వానికి స్థానికులు ప్రశంసలు కురిపించారు.

## వట్టిచెరుకూరులో విద్యార్థుల వీడ్కోలు సమావేశం




**వట్టిచెరుకూరు ఏప్రిల్16 ( నేటిమనదేశమ్ ప్రతినిధి) :** వట్టిచెరుకూరు మండలంలోని వింజనంపాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కళాశాల నుంచి వెళుతున్న చివరి సంవత్సరం విద్యార్థులను ఉద్దేశించి ఛైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడారు. కిట్స్ కళాశాల నుంచి వెళ్లిన విద్యార్థులంతా పూర్వ విద్యార్థుల సంఘంలో రిజిస్టర్ కావాలని కోరారు. కళాశాల నుంచి వెళ్లిన విద్యార్థులు ఏ దేశంలో ఉన్నా తాజాగా అందించిన సాంకేతికతను కిట్స్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అందించాలని సూచించారు.

## మారుతి జూనియర్ కాలేజ్ విద్యార్థుల అద్భుత ప్రతిభ, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు



**తణుకు ఏప్రిల్16 ( నేటిమనదేశమ్ ప్రతినిధి) :** పశ్చిమ గోదావరి జిల్లా తణుకులోని శ్రీ మారుతి జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఇంటర్మీడియట్ 2026 ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జూనియర్ ఇంటర్ దీఅ.జూ.ఎ విభాగంలో . లీలా ప్రసన్న 451 మార్కులతో ప్రథమ స్థానం, య. జయ సాహితీ 448 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. వీూజ విభాగంలో ఎ. రమ్యశ్రీ 451 మార్కులు, జజుజ విభాగంలో వీ. లిఖిత నాగలక్ష్మి ప్రవళిక 449 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ వీూజ విభాగంలో చీ. సృజన 982 మార్కులతో ప్రథమ స్థానం, ౚఖ. సఫియా 972 మార్కులతో ద్వితీయ స్థానం పొందారు. జజుజ విభాగంలోౄ. ప్రసన్న 967 మార్కులు సాధించారు. ఈ ఫలితాలు కాలేజీకి గర్వకారణంగా నిలిచాయి.

## నిజాయితీ చాటుకున్న వ్యక్తి.. అభినందించిన సీఐ



**మైదుకూరు ఏప్రిల్16 ( నేటిమనదేశమ్ ప్రతినిధి) :** మైదుకూరు బద్వేల్ రోడ్డులో ఓ వ్యక్తి పోగొట్టుకున్న రూ. 20 వేల నగదును సీసీ కెమెరాల సహాయంతో పోలీసులు గుర్తించి తిరిగి అప్పగించారు. మదీనా మసీదు వీధికి చెందిన అమీర్‌కు రోడ్డుపై నగదు దొరకగా, అతను దానిని అర్బన్ సీఐ రమణారెడ్డికి అప్పగించాడు. పోలీసులు సీసీ ఫుటేజీ ద్వారా బాధితుడిని గుర్తించి, అమీర్ చేతుల మీదుగా సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా అమీర్ నిజాయితీని సీఐ అభినందించారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, కెమెరాల ఏర్పాటుకు ప్రజల సహకారాన్ని కోరారు.

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from D.No: 1-3/21-16, Kamakotinagar, Vidyadharapuram, Vijayawada-520 012. (A.P.) and Printed at SKYLINE PRESS, D.No: 1-3/21-16, Kamakotinagar, Vidyadharapuram, Vijayawada-520 012. (A.P.), Associate Editor : K. Neeraja, Ph: 0866-2411299. E-mail: netimanadesam.vja@gmail.com